




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 14, మే 2025 | 16 పేజీలు


## నేడు ప్రపంచ సుందరీమణులతో

# ఓరుగల్లు



మైమరిపించేలా వరంగల్ అందాలు..

తిలకించేందుకు ప్రపంచ సుందరీమణుల రాక..

విశ్వవ్యాప్తం కానున్న వరంగల్ జిల్లా ఖ్యాతి..

నేడు వరంగల్, ములుగు జిల్లాల్లో పర్యటన

కలెక్టర్ల ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు..

వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ప్రజలు..

ఓరుగల్లు అంటేనే తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు.. చరిత్రకు నిలువెత్తు నిదర్శనం.. భవ్య దివ్య నవ్య నగరంగా పేరు గాంచింది. అంతేకాకుండా కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం.. రమణీయ శిల్ప సౌందర్యం.. అద్భుతమై ఆలయాలు.. అలరించే రాజస కట్టడాలు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం..ఒకటి కాదు రెండూ కాదూ.. వేయి స్తంభాలతో కొలువైన కోవెల నగరం.. త్రినగరిలో.. కొలువైన త్రికూటాలయం.. వరంగల్ నగరానికి వన్నె తెచ్చిన కట్టడాలు అనేకం.. కాకతీయ రాజుల కట్టడాలు.. నేటికీ ఆనాటి చరిత్రకు నిలువెత్తు నిలబడి ఉన్న సాక్ష్యాలు.. వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్య కాలంలో ఒక ఐతిహాసిక దుర్గం.. కాకతీ యులు అద్భుతంగా నిర్మించారు. వరంగల్ కోటలోని కీర్తి తోరణాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా ఎంచుకుంది..

హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త, మే 13.

వివరాలు 2 లో..

## ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు
- అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- బయ్యారం మండలంలో విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన
- బయ్యారం పెద్ద చెరువును అన్ని విధాల అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వివరాలు2లో..



బయ్యారం, ప్రభాత వార్త, మే 13 : ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలం లక్ష్మీనరసింహాపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్‌కు మంగళవారం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన లక్ష్మి నర్సింహాపురం, గంధంపల్లి ప్రజా బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి ప్రసంగించారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతోనే అధిక లాభాలు

### - జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

16 లో..













# నేడు ప్రపంచ సుందరీమణులతో ఓరుగల్లు...

**మొదటిపేజీ తరువాయి**

తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.. దీంతోపాటు రామప్ప ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో అద్భుతంగా నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. ఇంతటి ప్రఖ్యాతులు సాధించిన ఆలయాలు.. పర్యాటకంగా పేరుగాంచిన ప్రాంతాలను తనివీ తీరా పరిశీంచేందుకు ప్రపంచ సుందరీమణులు తరలిరావడం వరంగల్ గొప్ప తనం ఇట్టే తెలుస్తోంది.. ప్రపంచ సుందరీమణులు (మిస్ వరల్డ్2025 పోటీదారులు) బుధవారం వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ లోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ఇందులో భాగంగానే వరంగల్ నగర వారసత్వాన్ని, సాంస్కృతిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇందుకోసం పర్యాటక శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. కాగా, 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని... అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకిస్తారు. రాత్రి హరిత హోటల్లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్కు తిరుగు ప్రయాణమవుతారు. ఆయా జిల్లాల కలెక్టర్లు అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. వారికి ఎక్కడా ఏలాంటి ఇబ్బందిరాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రభుత్వం వీరి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో ప్రతి అంశంలోనూ తెలంగాణ ఖ్యాతి ప్రతిబింబించేలా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. 'తెలంగాణ జరూర్ ఆనా'అనే థీమ్ తో ప్రభుత్వం అందాల భామలు ప్రాచీన ఆలయాలు.. పర్యాటక ప్రాంతాల అందాలు తిలకించేలా ప్రణాళిక రచించింది. తద్వారా వరంగల్ ఖ్యాతి ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.

## చారిత్రాత్మక ఆలయం.. వేయి స్తంభాల గుడి..

వరంగల్లోని వేయి స్తంభాల గుడి, రుద్రేశ్వర స్వామి ఆలయం అని కూడా పిలువబడే ఈ చారిత్రాత్మక హిందూ దేవాలయం. తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండలో ఉంది. ఈ ఆలయం కాకతీయ వంశ రాజుల కళా నైపుణ్యానికి, శిల్పకళా చాతుర్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ఆలయం శివుడు, విష్ణువు, సూర్యునికి అంకితం చేయబడింది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చబడింది. ఈ ఆలయం..ఈ గుడి క్రీ.శ. 1163లో కాకతీయ రాజు రుద్రదేవుని ఆదేశాల మేరకు నిర్మించారు. ఈ ఆలయం చాళుక్య శైలిలో నిర్మించబడింది. అయితే కాకతీయుల శిల్పకళా వైభవం దీనిలో స్పష్టంగా కనిపిస్తుంది. నక్షత్రాకార పీఠంపై నిర్మితమైన ఈ త్రికూటాలయం అద్భుతమైన వాస్తుకళను ప్రదర్శిస్తుంది. ఆలయం కళ్యాణ మంటపం.. ప్రధాన ఆలయంతో కలిపి సుమారు వేయి స్తంభాలతో నిర్మించడంతో దీనికి "వేయి స్తంభాల గుడి" అనే పేరు వచ్చింది. 2005-2006లో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ మంటపం కొన్ని స్తంభాల పునర్నిర్మాణం జరిగింది. 2024లో 17 సంవత్సరాల తర్వాత కళ్యాణ మంటపం సందర్శకుల కోసం తిరిగి తెరిచారు. వేయి స్తంభాల గుడి కాకతీయ సామ్రాజ్య కళా వైభవానికి, శిల్పకళా నైపుణ్యానికి, ఇంజినీరింగ్ చాతుర్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. ఈ ఆలయం తెలంగాణ సాంస్కృతిక వారసత్వంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, చరిత్ర పరిశోధకులను ఆకర్షిస్తోంది.

## కాకతీయుల వైభవానికి నిదర్శనం.. వరంగల్ కోట..

వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్యం కాలంలో నిర్మితమైన ఒక ఐతిహాసిక దుర్గం. ఈ కోట క్రీ.శ. 8వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వరకు విస్తరించిన చరిత్రను కలిగి ఉంది. కాకతీయులు (క్రీ.శ. 7501323) ఈ కోటను నిర్మించి, తమ రాజధానిగా చేసుకున్నారు. కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటను దుర్భేద్యంగా, అద్భుత నిర్మాణాలతో తీర్చిదిద్దారు. కోటలోని మూడు వృత్తాకార పొరలు, నాలుగు భారీ రాతి ద్వారాలు (కీర్తి తోరణాలు), స్వయంభూ శివాలయం వంటివి కాకతీయుల నిర్మాణ వైభవానికి నిదర్శనం.. కాకతీయ రాజు ప్రోల రాజు ఈ కోట నిర్మాణానికి పునాది వేశారని ప్రజలు నమ్ముతారు. గణపతి దేవుడు, రుద్రమ దేవి, ప్రతాపరుద్రుడు వంటి రాజులు ఈ కోటను మరింత బలోపేతం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ కోటను ఒక ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ స్థలంగా గుర్తించి, దాని పరిరక్షణ.. పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. కాకతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించేందుకు కాకతీయ వైభవ సప్తాహం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది. వరంగల్ కోటలోని కాకతీయ కళా తోరణం (కీర్తి తోరణం) తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంగా గుర్తింపు పొందింది. ఈ తోరణం కాకతీయుల నిర్మాణ కళాత్మకతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.

## రామప్ప ఆలయం విశిష్టత..

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం పలంపేట గ్రామంలో రామప్ప ఆలయం ఉంది. ఈ ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. ఈ ఆలయం రామలింగేశ్వర దేవాలయం అని కూడా పిలుస్తారు. శివునికి అంకితం చేయబడింది. రామప్ప ఆలయం కాకతీయ శైలిలో నిర్మించారు. ఇది ఎత్తైన నక్షత్ర ఆకారపు పీఠంపై తూర్పు దిశాభిముఖంగా నిర్మితమై ఉంది. జులై 25, 2021న, రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు పొందింది. ఈ గుర్తింపు కోసం 255 కట్టడాలు పోటీపడగా, 17 దేశాల ప్రతినిధులు రామప్పకు అనుకూలంగా ఓటు వేశారు. యునెస్కో వారసత్వ హోదా సాధించింది. ఆలయం కాకతీయ శిల్పకళా వైభవానికి చిహ్నంగా నిలుస్తుంది. దీని నిర్మాణ సాంకేతికత సౌందర్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఓ సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇంతటి అద్భుతమైన ఆలయాలు,, పర్యాటక ప్రాంతాల అందాలను తిలకించేందుకు ప్రపంచ అందాల భామలు తరలిరావడం చరిత్రలో కొత్త అధ్యాయనానికి నాంది పలుకుతోంది. వరంగల్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా మారుమ్రోగడం జిల్లా ప్రజల అదృష్టంగా చెప్పవచ్చు. వీటన్నింటినీ తిలకించే అందాల భామలు మంత్రముగ్ధులు కావడం మాత్రం నిజం.. ప్రపంచసుందరీమణుల పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు సకల ఏర్పాట్లు చేస్తుంటే.. జిల్లా ప్రజానీకం మాత్రం అందాల భామలను చేసేందుకు వేయి కళ్లతో నిరీక్షిస్తున్నారు.

# నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలి

## - కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం (పర్సనల్) కిరణ్కుమార్

**కొత్తగూడెం, మే 13 - ప్రభాతవార్త:**

సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ ఛాంబర్లో కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్ లో పని చేస్తూ మెడికల్ ఇన్వ్యాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ.... సింగరేణి సంస్థ సి ఎండి ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకములో భాగముగా మంగళవారం ఏడుగురుకి(7) (టికేఎస్డానియల్, జిడి.నీహారిక, కే.భార్గవి, సిహెచ్. స్వాతి, ఎస్.ఓం సాయి కుమార్, బి.శరత్ కుమార్, ఐ.రామ కృష్ణ) నియామక పత్రాలు అందచేశామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్ మాట్లాడుతూ.... కారుణ్య నియామకములో భాగముగా సింగరేణి సంస్థ లో ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి ఎండి ఎన్.బలరాం, డైరక్టర్ (పా) శ్రీ కే.వెంక టేశ్వర్లుకు, ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్) జి.వి.కిరణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రముంలో ఈఈ సెల్ ఇంచార్జ్ ఏజేఎం మురళీధర్ రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ పీతాంబ రరావు, డిజిఎం (పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు బి.సుశీల్ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ ఆసిస్టంట్లు శ్యామ్ కిరణ్, జూనియర్ ఆసిస్టంట్లు సాయి స్వప్నిల్, మోనిక, సింధు శ్రీ పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ నెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిర మ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తాం అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే మన జీవితాలు మెరుగవుతాయి, దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తెలంగాణ ఎదుగుతుందని పోరాటం చేశామని గుర్తు చేశారు. వనరులు, ఆర్థిక సంపద తెలంగాణ ప్రాంత ప్రజలు వాడుకుంటే వారికి మేలు జరుగుతుందని సోనియాగాంధీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిందని అన్నారు. మన రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ నిరంతరం కృషి చేస్తుంది అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశాం, 22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించబోతున్నాం, గిరిజన నియోజకవర్గాల్లో ఘనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ఈ పథకం దేశ చరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు,కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం. ఇంకో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల తోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహిం చేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం 21,500 కోట్లు ఖర్చు చేసాం అన్నారు. 13వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం అన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకునేవారికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నాం అందుకు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లిస్తుందని ఈ పథకం ద్వారా ప్రతి గ్రామంలో 80 నుంచి 90 శాతం మంది కరెంటు బిల్లులు చెల్లించాల్సిన అవసరం లేకుండా పోయింది అన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి తరపున 12,500 కోట్ల రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది అన్నారు. నియో జకవర్గంలో కానీ మండలంలో కానీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మె ల్యే కోరం కనకయ్య ఒక దరఖాస్తు ఇస్తే దాని పరిష్కరించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, వైరా ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారి, సూపరింటెండెంట్ ఇంజనీర్ నరేష్, ఆర్డీవో కృష్ణవేణి,మూల మధూకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్ నాయక్, తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,తమ్మిశెట్టి వెంకటపతి, తిరుమల చంద్రారెడ్డి, గుంజ వీరస్వామి,చెరుకుపల్లి నర్సయ్య,అన్ని విభాగాల జిల్లా అధికారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

**పోచమ్మ జంక్షన్ ను సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశం..**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగరంలో డీసిల్టింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళ వారం బల్దియా పరిధి లోని 14 22 డివిజన్ పరిధి లో మేయర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి శానిటేషన్ డీసిల్టింగ్ పనుల పురోగతిని పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు ఈ సందర్భం గా పోచమ్మ జంక్షన్ లో పర్యటించిన మేయర్ అధికారులకు సూచనలు చేస్తూ జంక్షన్ ను సుందరం గా తీర్చి దిద్దాలని దేశాయి పేట డౌన్ ప్రాంతం లో పర్యటించి నీటి లీకేజీ నీ పరిశీలించిన మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచన లు చేస్తూ ఈ ప్రాంతం లో లీకేజీ లు లేకుండా శాశ్వత పరిష్కారం చూడాలని కొబ్బరి బొండాలు విక్రయదారుడు తో మాట్లాడే క్రమంలో వినియోగించిన బోండాలను అక్కడే వేయడాన్ని గమనించి బొండాలు కో కో పిట్ యూనిట్ కు తరలించేలా చూడాలని ఏం హెచ్ ఓ ను ఆదేశించారు. డ్రైన్ ల మీద డబ్బాలు ఉన్నాయని వెంటనే వాటిని తొలగించి సిల్ట్ తొలగించాలని అన్నారు. కోట చెరువు యూ టి వద్ద కొనసాగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించి వేగవంతం గా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి డి ఈ లు రంగారావు కృష్ణ మూర్తి టి పి ఎస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకోవాలి

*ఎడ్యుకేషన్ కేయూ, మే 13 ప్రభాతవార్త :*

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకోవాలని సాంకేతిక అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగ కార్మిక సంఘాల ఐక్యంగా నిర్వహిస్తున్న ఈనెల 20న దేశవ్యాప్తిత సమ్మెకు కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం తరుపున సంపూర్ణ మద్దతు! ప్రకటించినట్లు వెల్లడించారు. తమ సంఘం నేతృత్వంలో సమ్మెలో భాగంగా ఈనెల20న కేయూ పరిపాలన భవనం ఎదుట మధ్యాహ్నా భోజన విరామ సమయంలో నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. కేంద్ర ఉద్యోగ, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయని చెప్పారు. కేంద్రంలో గతంలో ఉన్న 29 కార్మిక అనుకూల చట్టాలను రద్దు చేసిందన్నారు. 4కొత్త కార్మిక నిర్బంద చట్టాలు తెచ్చిందన్నారు. గతంలో 10మంది పనిచేసే సంస్థలకు బోనస్, పీఎఫ్, గ్రాట్యూటీ సదుపాయాలను వర్తించేవన్నారు. తాజా చట్టాలతో 100 పనిచేసే సంస్థలకు బోనస్, పీఎఫ్, గ్రాట్యూటీ అందే విధంగా నిబంధనలు రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో 7గురు కార్మికులతో సంఘాలను ఏర్పాటు చేసుకునే వీలుండగా తాజాగా 100 మంది ఉంటేనే సంఘాలను ఏర్పాటు చేసే అవకాశాలున్నాయని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కుల ఉల్లంఘనలతో పాటు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపడుతున్న సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేయూ సాంకేతిక ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్. రాము. గౌరవ అధ్యక్షుడు వి. నందయ్య, కోశాధికారి వి.ప్రేమాసాగర్, జాయింట్ సెక్రటరీ వైబాబు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో ఉజ్వల భవిత 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్

*పరకాల మే 13 (ప్రభాత వార్త)*

బడీడు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దాలని పరకాల పురపాలక సంఘం 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని వెలమవాడ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ ఉచితంగా పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత పాఠ్య, నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం, రాగిజావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజయ్య మాట్లాడుతూ క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష సూక్ష్మ పరిశీలన జ్ఞానం పెరుగుతుందని, ఆటల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నామని తెలిపారు. వేలకు వేల ఫీజులు కట్టి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే బదులు ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలని తల్లిదండ్రులను, విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ సరిత, అంగన్వాడి టీచర్లు, మెప్మా, మహిళా గ్రూప్ సభ్యులు అల్లం సాంబయ్య, షాఫోద్దీన్, అశోక్ ,జయప్రద, విజయలక్ష్మి ,అమీనా, రహీన సుల్తానా, పర్వీన్ సుల్తానా, సమీర్, సునంద, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

### -- జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్

*కమలాపూర్, ప్రభాత వార్త:*

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ హెచ్చరించారు. కమలాపూర్ రైతు వేదిక యందు ఎరువులు, పురుగుమందులు, విత్తనాల డీలర్లకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. రవీందర్ సింగ్, సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌కుమార్, వ్యవసాయ అధికారి కమలాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల చట్టాలు, నిబంధనల గురించి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ వివరించారు. డీలర్లు వారి స్టాక్ నిల్వలను ప్రతి నెల మొదటి వారంలో ఆన్‌లైన్ లో నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు తీసుకొచ్చి అమ్మిన, దొంగతనంగా రాత్రివేళలో విత్తనాలు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ జిల్లా వ్యవసాయ అధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విత్తన పురుగుమందుల ఎరువుల డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు నూక సాంబమూర్తి, ఉపాధ్యక్షులు కిషోర్, ఇతర డీలర్లు సాంబశివుడు, గట్టు నారాయణ, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గేదె ఆకస్మిక మృతి

*భీమదేవరపల్లి మే 13 ప్రభాతవార్త:*

కొత్త పల్లి గ్రామంలో పాలు ఇచ్చే గేదె ఆకస్మికంగా మృతి చెందింది.



స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుడి కందుల స్వరూప పాలు ఇచ్చే గేదె ఈనెల 12 అర్ధరాత్రి మృతి చెందినదో తెల్లవారుజామున పాడి రైతు ఆకస్మికంగా మృతి మృతి చెందడంతో ఉదయం సాయంత్రం కలుపుకొని 10 లీటర్ల పాలు కుటుంబ పోషణకు అవసరమయ్యేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు

# నేటి నుంచి కేయు డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 13 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ రెండవ, నాల్గవ, ఆరవ (రెగ్యులర్) సెమిస్టర్ పరిక్షలు, ఒకటవ, మూడవ, ఐదవ (బ్యాక్ లాగ్) సెమిస్టర్ పరిక్షలు ఈనెల 14వ తేది (బుధవారం) నుంచి ప్రారంబించటానికి అన్ని ఏర్పాట్లు చేసినట్ట విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, డాక్టర్ ఎం.తిరుమలదేవి, డాక్టర్ పి.వెంకటయ్య ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు, దీనికి సంబంధించి మూడు ఉమ్మడి జిల్లాల పరీక్షా కేంద్రాల ప్రిన్సిపాల్‌లతో జూమ్‌లో సమావేశం నిర్వహించి సూచనలు చేయటం జరిగింది అన్నారు. విద్యార్థులు సౌకర్యం కోసం హాల్ టికెట్‌లను వెబ్ సైట్‌లు ఉంచినట్టు, విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అన్నారు.

# పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు

*పర్వతగిరి, మే 13, ప్రభాతవార్త*

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన స్థానం ఉంటుందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం కాంగ్రెస్



పార్టీ అధ్యక్ష పదవికి పిన్నింటి సునీల్‌రావు ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కలిసి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నిక పారదర్శకంగా, నిస్పక్షపాతంగా ఉంటుందని పార్టీకోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు కాంగ్రెస్ పార్టీలో ఉంటుందన్నారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో జూలపల్లి గంగాధర్‌రావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల మల్లికార్జున్, జూపల్లి సురేందర్‌రావు, నరెడ్ల సూరయ్య, దారం పూర్ణచందర్, వర్ధినేని సతీష్‌రావు, చింతపట్ల అజయ్‌రావు, చింతపట్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

*పరకాల మే 13 (ప్రభాత వార్త)*

సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను తిప్పుతుందని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15 నుంచి 26 వరకు జరిగే పుష్కరాలకు పరకాల డిపో నుంచి ప్రతిరోజు 10 ప్రత్యేక బస్సులు కాలేశ్వరం కు తిప్పనన్నట్లు పేర్కొన్నారు. పుష్కరాల ప్రత్యేక బస్సు చార్జీలు పెద్దలకు రూ.190, పిల్లలకు రూ.110 నిర్ణయించినట్లు తెలిపారు.




## దళితులై దళితులపై చిన్న చూపు సరికాదు

**-కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు**

*కాటారం, మే 13, ప్రభాతవార్త*



దళితులై దళితులపై చిన్న చూపు సరికాదని కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు పేర్కొన్నారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంగళవారం కాటారం మండల కేంద్రంలో, ధన్వాడ గ్రామంలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను పరామర్శించడానికి రావడం జరిగిందన్నారు. పెద్దపల్లి ఎంపీ దళితులపై వివక్ష చేపడం జరుగుతుందని పలు సందర్భాలలో బహిరంగంగా వ్యక్తం చేయడం జరిగిందన్నారు. మంగళవారం పరమార్శాలకి వచ్చినప్పుడు కాటారం మండలానికి వచ్చి మాకు కనీసం సమాచారం ఇవ్వకుండా, ఎన్నికల్లో మీకు వ్యతిరేఖంగా పనిచేసిన వివిధ పార్టీ నాయకులతో పర్యటించడం సరికాదు అని అన్నారు. మీ గెలుపులో ముఖ్య పాత్ర పోషించిన దళితులను ఒక దళిత నాయకుడే చిన్న చూపు చూపడం చాలా బాధాకరం అన్నారు. మీ గెలుపులో మంథని నియోజకవర్గం లోనే అత్యధిక మెజారిటీ రావడం అలాంటి నియోజకవర్గంలో ఉన్న దళితులకు వెంట ఉంటూ వారి అభ్యున్నతికు కృషి చేయడం మరిచి, వివక్ష చూపించడం సరికాదు అన్నారు. మళ్ళీ ఇంకోసారి పునరావృతం కాకుండా చూసుకోవలసిందిగా దళితుల పక్షాన తెలియజేస్తున్నట్లు భూపెల్లి రాజు ప్రకటించారు.

## వైద్య సేవలపై ఏర్పాట్లపై తనిఖీ

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో రేపటి నుండి జరిగే సరస్వతి పుష్కరాల నేపథ్యంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వేల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆరోగ్య శిభిరాలు, ఉద్యోగస్థుల హజరు, డ్యూటీ రోస్టర్, మందుల ఏర్పాటు వంటి వాటిని పరిశీలించారు. అనంతరం ప్రోగ్రాం అధికారులు కోర్ కమిటీ మెంబర్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పుష్కరాల సమయంలో వీరితో పాటు డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్, పిఓలు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, సందీప్, ఎంఓలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో మొదటి విజేతగా బిర్యాణీ టీం

**-రన్నరప్‌గా నిలిచిన ఉడాన్ టీం**

**-కాళేశ్వరంలో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు**

**-పారితోషికాన్ని అందజేసిన మాడుగుల పవన్ శర్మ**

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం గ్రామంలో లేతకారి మల్లయ్య స్మారకార్థం కాళేశ్వరం గ్రామస్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో మంగళవారం రెండు జట్లు ఫైనల్‌లో తలపడగా బిర్యాణీ టీం గెలుపొందగా రన్నరప్‌గా ఉడాన్ టీం నిలిచిందని టోర్నమెంట్ నిర్వాహకుడు లేతకారి రాజబాపు వెల్లడించారు. ప్రథమ బహుమతి గెలుపొందిన బిర్యాణీ టీంకు రూ.10,016 ప్రైజ్ మనీ, రన్నరప్‌గా నిలిచిన ఉడాన్ టీంకు రూ.5,016 నగదు పారితోషికాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు రేవెల్లి రాకేష్, లక్షి ్మ స్వామి, ఆనంద్, సృజన్, సమీర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**భక్తుల సౌకర్యార్థం 70 సర్వీసులు పెంపు మేనేజర్ ఏ. ఇందు**

*కాళేశ్వరం, మే 13,ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ఈనెల 15 నుండి 26 తేదీ వరకు కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు భూపాలపల్లి డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఎ. ఇందు ఓ ప్రకటనలో తెలిపారు వారు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల సందర్భంగా భూపాలపల్లి బస్టాండ్ నుండి కాళేశ్వరం వరకు రోజు 47 సర్వీసులతోపాటు అదనంగా 70 ప్రత్యేక బస్సులు రోజుకు 130 ట్రిప్పులు నడుస్తాయని అన్నారు భూపాలపల్లి నుండి కాళేశ్వరం పెద్దలకు 120 చిన్న లకు 70 మరియు హన్మకొండ నుండి కాళేశ్వరం పెద్దలకు 250 చిన్నలకు 140 రూపాయల టికెట్ ధర నిర్ణయించామని వారు తెలిపారు మహాలక్షి ్మ పథకం కూడా ఈ సేవలకు వర్తిస్తుందని ప్రయాణికులు ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే సరస్వతి పుష్కర ఘట్టంలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ ముక్తీశ్వర స్వామి వారి దివ్య దర్శనం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు ప్రయాణికులను కోరారు

## పరారీలో నకిలీ ఏటీఎం దొంగలు

*కొత్తగూడెం క్రైం, మే 13 - ప్రభాతవార్త:*

నకిలీ ఏటీఎంలో ద్వారా ఖాతాదారుల నుంచి పిన్ నంబర్లు తెలుసుకొని కోట్ల రూపాయలు కొల్లగొట్టిన కేసులో నలుగురు జైలు నుంచి పరారయ్యారని వన్‌టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. క్రైం నంబర్ 78/2013, క్రైం నంబర్ 14/2012, యూ/ఎస్ 420, 468, 379 సెక్షన్ 66(సీ)(డీ) ఆఫ్ ఐటీ యాక్టు ఆఫ్ పీఎస్ కొత్తగూడెం వన్టౌన్ కేసులలో జైలు శిక్ష, బెయిల్‌పై వచ్చి పరారీలో ఉన్నారు. కొత్తగూడెం ఫస్ట్ ఎడిషనల్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి సదరు నింధితులకు 82,83 సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు. ఈ విషయమై కొత్తగూడెం వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ ప్రకటన విడుదల చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన హరిదాస్ బిశ్వాస్, డీఎన్ మజుందార్, సోనాలికార్, ఆశీష్ దత్తాలు ఏటీఎంలో నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టిన కేసులో నిందితులని పేర్కొన్నారు. వీరి జాడ తెలిసినవారు 8712682017 నంబర్‌కు తెలియజేయాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి : అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

*లక్ష్మీదేవిపల్లి, మే 13 - ప్రభాతవార్త:*



ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి అని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి, పాల్వంచ మండలం రెడ్డిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పౌరసరఫర శాఖ అధికారులతో కలిసి సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. త్రాగునీరు టెంట్, తూకపు, తేమ యంత్రాలు, గన్ని బ్యాగ్స్, టార్పాలిన్ లు, అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం కేటాయించిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, అన్ని రకాల రిజిస్టర్ లను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ ఇంటర్ రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు

**- అభినందించిన కృష్ణవేణి కాలేజీ డైరెక్టర్**

*లక్ష్మీదేవిపల్లి, మే 13 - ప్రభాతవార్త:*



మార్చి నెలలో జరిగిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కృష్ణవేణి కళాశాలకు చెందిన విద్యార్థిని హాసినికి వెయ్యి మార్కులకు గాను 994 మార్కులు సాధించింది. ఇంటర్ బోర్డు వారు కల్పించిన రీ వెరిఫికేషన్ అవకాశాన్ని ఉపయోగించుకొని రెండు మార్కులు అధికంగా సాధించింది. ఈ రోజు బోర్డు నుంచి వచ్చిన సమాచారంతో వెయ్యికి 996 మార్కులు సాధించి రాష్ట్రంలో అగ్రగామి విద్యార్థిగా నిలిచింది. ఈ విద్యార్థినిని కాలేజీ డైరెక్టర్ మాచవరపు కోటేశ్వరరావు, అధ్యాపక బృందం అభినందించారు.

## ప్రమాదవశాస్తూ బత్తాయి చెట్లు దగ్ధం.

*పెద్ద అడిశర్ల పల్లి,13 మే ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా, పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని దుగ్యాల శివారులోని గురువారం నాడు ప్రమాదవశాస్తు బత్తాయి తోటలు కాలిపోవడంతో రైతులు ఆందోళన గురైన సంఘటన చోటు చేసుకుంది. తాసిల్దార్ శ్రీనివాసరావు విషయం తెలుసుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ తెలిపిన వివరాల ప్రకారం పీఏ పల్లి గ్రామానికి చెందిన నారాయణదాసు శ్రీనివాస్ సర్వే నెంబర్ 409. నాలుగు సంవత్సరాల బత్తాయి చెట్లు దాదాపు 30 చెట్లు. ఏరుకొండ లింగయ్య 405. సర్వే నెంబర్ లోని దాదాపు 30 చెట్లు ఎనిమిది సంవత్సరాల బత్తాయి చెట్లు. గణపురం సంతోష్ కుమార్ 405. సర్వే నెంబర్ లోని నాలుగు సంవత్సరాలు చెట్లు ఐదు చెట్లు ప్రమాదవశాస్తూ బత్తాయి చెట్లు మంటల్లో దగ్ధమైనట్లు ఆయన తెలిపారు. గురువారం నాడు మధ్యాహ్నం సమయంలో సమీపంలోని వరి చేలలోని కొర్లు కాలుతూ కాలుతూ దగ్గరలో ఉన్నటువంటి ఈ ముగ్గురి రైతుల బత్తాయి చెట్లు ప్రమాదవశాత్తు మంటల్లో దగ్ధమైనట్లు ఆయన పేర్కొంటూ రైతులు సమయస్ఫూర్తి ప్రదర్శించి మంటలను ఆర్పటముతో పెద్ద ఎత్తున ప్రమాదాన్ని నిలుపుదల చేశారని ఆయన పేర్కొన్నారు. రైతులకు జరిగినటువంటి నష్టాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగిన న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. రైతులెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వేసవికాలంలో ఎండలు అధికంగా ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటూ రైతులు జాగ్రత్త వహించి ఎండల నుండి కాపాడుకునేందుకు తగిన ప్రయత్నం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఎంపీ ఈటలపై అనుచిత వ్యాఖ్యలు తగదు

*చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త*



:ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని చిట్యాల మండలం బీజేపీ అధ్యక్షుడు పీక వెంకన్న అన్నారు. ఈటెల రాజేందర్ పై అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జగ్గారెడ్డి దిష్టిబొమ్మను చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పదవుల కోసం పాకులాడుతూ ప్రజల పక్షాన నిరంతరం ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై అనుచిత వాఖ్యలు చేయటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ్మాగౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్, బూత్ అధ్యక్షుడు సిలువేరు నర్సింహ్మా, ఈరటి సురేష్ నాయకులు ఆకుల వెంకన్న, వరికుప్పల నర్సింహ, మురాల తిరుమలేష్, మురాల లింగస్వామి, తెల్సూరి నర్సింహ, రాజు, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వల..

**వేట మొదలుపెట్టిన ప్రయివేట్ విద్యా సంస్థలు!!**

**రాయితీల పేరుతో ఉక్కిరిబిక్కిరి!!**

**విసిగేస్తూ వెంటాడుతున్న వైనం!!**

**పిల్లలను స్కూళ్లలో చేర్పిస్తేనే కొలువు.. ప్రయివేటు టీచర్లపై అడ్మిషన్ల కత్తి!!**

**జీతాల కోసం టీచర్లకు టార్గెట్లు**

*(పరకాల ప్రభాత వార్త)*

ప్రయివేటు విద్యాసంస్థలు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు వల వేస్తున్నాయి. ఎల్ కేజీ, నర్సరీ తరగతులకు అడ్మిషన్ల కోసం టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కు లక్ష్యాలను నిర్దేశించారు. దీంతో టీచర్లు ఇంటింటికీ తిరిగి అడ్మిషన్ల కోసం వెంట పడుతున్నారు. పాఠశాల టీచర్స్ ప్రతినిధులు ఏకంగా గ్రామాల్లో మధ్యవర్తులను పెట్టుకుని, విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారి పాఠశాల గురించి వివరిస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యనభ్యసించిన విద్యార్థుల తల్లిదండ్రుల నెంబర్లు సేకరించి మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్ లు, ఫోన్లు చేస్తూ విసిగిస్తూ వెంటాడుతున్నారు.రాయితీల పేరుతో బుట్టలో వేసుకునే ప్రయత్నాలువిద్యార్థుల స్థాయిని బట్టి అడ్మిషన్లు సేకరిస్తున్నారు. కుటుంబం ఆర్థిక పరిపుష్టత లేకపోయినా పిల్లల భవిష్యత్తు కోసం అప్పులు చేసైనా మంచి కాలేజీలో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులు యోచిస్తున్నారు. దీనిని క్యాష్ చేసుకునేందుకు కార్పొరేట్, ప్రయివేటు పాఠశాల నిర్వాహకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. విద్యార్థులను ఎలాగైనా తమ పాఠశాలలో చేర్పుకునేందుకు ఇంటింటా ఫోన్, ఎస్ఎంఎస్ ద్వారా అప్పుడే ప్రచారం మొదలు పెట్టారు. బుట్టలోవేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. తమ పాఠశాలలో ఉత్తమ బోధనతో పాటు ఫలానా ప్రత్యేకతలు ఉన్నాయని, చేరితే రాయితీలు ఇస్తామని ఊదరగొట్టేస్తున్నారు. విద్యార్థుల చిరునామా, ఫోన్ నెంబర్లను ప్రయివేటు సంస్థల ప్రతినిధులు, ఆయా పాఠశాలల నుంచి ఇప్పటికే సేకరించారు. విద్యార్థి మార్కులు, కుటుంబ ఆర్థిక స్థోమతను తెలుసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రయివేటు విద్యాసంస్థల ప్రతినిధులు స్థానికంగా నియమించుకున్న మధ్యవర్తుల ద్వారా నేరుగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళుతున్నారు. తమ కళాశాలలోచేర్పితే ఫీజు రాయితీ ఇస్తామని, సౌకర్యాలు కల్పిస్తామని, పలు పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని, ఆలస్యం చేస్తే సీట్లు దొరకవని ఉపన్యాసిస్తున్నారు.ఉపాధ్యాయులతో తల్లిదండ్రులకు గాలంమరో వైపు ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం.. కొన్ని స్కూళ్లలో ఏడాదికి కేవలం రూ.10 నెలలు మాత్రమే జీతాలు చెల్లించి చేతులు దులుపుకొంటున్నారు. కాదు, కూడదంటే ఉద్యోగాలు వదిలేయాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. 2 నెలలపాటు జీతాలు అందక కుటుంబాలను నడపటానికి టీచర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సెలవుల్లో సైతం కొత్త అడ్మిషన్ల వేటలో పడాల్సిందే. అనుకున్న టార్గెట్ సాధించాల్సిందే.చెప్పేది ఒకటి! చూపించేది మరొకటి!స్కూళ్ల ప్రత్యేకతలను గ్రాఫిక్స్ లో చూపించడంతో పేరెంట్స్ ఆకర్షణకు లోనవుతున్నారు. డైలీ టెస్ట్ లు, ప్రతి రోజూ స్టడీ అవర్స్, కంప్యూటర్, లైబ్రరీ,ల్యాబ్, ప్రతి పండుగ సెలబ్రేషన్, ఆటపాటలతో పాటు కరాటే, కల్చరల్ ప్రోగ్రాం అంటూ స్టాఫ్ పేరెంట్స్ కు వివరిస్తున్నారు. స్టూడెంట్స్ స్కూళ్లలో చేర్పించుకొని అడ్మిషన్ ఫీజు కట్టించుకునే వరకూ కేవలం స్కూల్ ఫీజు మాత్రమే చెబుతారు. ఫీజు చెల్లించిన తర్వాత బస్సు ఫీజు, యూనిఫామ్, బుక్స్ ఫీజు అంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలు ఆన్ లైన్ లో ఫిక్స్ చేసిన ఫీజులని చెబుతున్నారు. దీంతో పిల్లలను చేర్పిన టీచర్ల పై పేరెంట్స్ ఒత్తిళ్ల పెరుగుతుండడంతో మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితులపై మండల విద్యాశాఖ దృష్టి పెట్టి టీచర్ల పై వేధింపులు నిరోధించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానీ ప్రయివేట్ విద్యాసంస్థల నుంచి అధికారులకు అందుతున్న ముడుపుల వల్లే చూసిచూడనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## సరస్వతీ పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను**

*మే 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్*

కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో సరస్వతీ నది పుష్కరాలు మే 15 నుండి 26 వ తేదీ వరకు జరగనున్న సందర్భంగా పుష్కర నది స్నానాలతో పునీతులు కావడం కోసం రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు కాళేశ్వరం కి తరలివచ్చే అవకాశం ఉంది అని రీజనల్ మేనేజర్ బి విజయభాను తెలియజేశారు. ఈ పుష్కరాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ లోని 9 డిపోల నుండి బస్సులు కాళేశ్వరం కి నడపడం జరుగుతుంది అని డి. విజయభాను అన్నారు.వివిధ డిపోల నుండి కాళేశ్వరం కి నడపబడే ప్రత్యేక బస్సుల వివరాలుఈనెల మే 15వ తేదీన 63 బస్సులు, 16వ తేదీన 63 బస్సులు, 17వ తేదీన 63 బస్సులు, 18వ తేదీన 70బస్సులు, 19 వ తేదీన 70బస్సులు,20 వ తేదీన 63బస్సులు, 21 వ తేదీన 63బస్సులు, 22 వ తేదీన 63బస్సులు, 23 వ తేదీన 63బస్సులు,24 వ తేదీన 63బస్సులు, 25 వ తేదీన 75బస్సులు, 26 వ తేదీన 75బస్సులుమొత్తం 790 బస్సులతో 1580 ట్రిప్పులు హైదరాబాద్ హనుమకొండ నుండి ,పరకాల, భూపాలపల్లి, జనగామ ,తొర్రూరు, నర్సంపేట మహబూబాబాద్ డిపోల నుండి ప్రయాణికుల రద్దీ కి బస్సులు నడపడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది అని అన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో ప్రత్యేక చార్జీలు చేయడం జరుగుతుంది అని అన్నారు. కావున ప్రయాణికులు అందరూ సరస్వతీ నది పుణ్య తీర్థ దర్శనానికి ఆర్టీసీ బస్సులలో ప్రయాణించగలరని మీ ప్రయాణాన్ని సుఖవంతంగా, సురక్షి త ప్రయాణంగా మలుచుకోగలరని ఆశిస్తున్నామని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఒక ప్రకటనలో పుష్కర స్నాన ప్రయాణికులకు తెలియజేశారు.



## నేడు హనుమకొండకు ప్రపంచ సుందరీమణుల రాక

**భారీ భద్రత ఏర్పాట్లుసెక్యూరిటీ దృష్ట్యా హనుమకొండ సిఐ సతీష్ బృందం ఇంటింటి సోదాలు**

*మే 13, ప్రభాతవార్త హన్మకొండ టౌన్:*

నేడు నగరానికి ప్రపంచ సుందరీమణులు వస్తున్న సందర్భంగా హనుమకొండ సిఐ సతీష్ నాయకత్వంలో ఎస్సై ల బృందం నాలుగు టీం లుగా ఏర్పడి హనుమకొండ పరిసర ప్రాంతాలైన వేయి స్తంభాల గుడి, కాపువాడ, ఏనుగుల గడ్డ, హనుమకొండ చౌరస్తా తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేయడం జరిగింది. ముఖ్యంగా వేయి స్తంభాల గుడిని ప్రపంచ సుందరీమణులు సందర్శించ నున్నందున ఈ ప్రాంతాల్లో ఎవరైనా అనుమానితులు ఉన్నారా అనే అనుమానంతో సోదాలు చేయడం జరిగిందని హనుమకొండ సిఐ సతీష్ తెలియజేశారు. ప్రపంచ సుందరిమల రాక సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు.



## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సాయిని రవీందర్

*మే 13, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:*

మున్నూరు కాపు సంఘం గౌరవ సలహాదారులు ముఖ్య సలహాదారులైన పుప్పాల రజనీకాంత్ ఆధ్వర్యంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి టి మున్నూరు కాపు సంఘం అని పేరు పెట్టడం జరిగింది అని రాష్ట్ర గౌరవ సలహాదారులు పుప్పాల రజనీకాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా సాయిని రవీందర్ ను ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. రాష్ట్ర కోశాధికారిగా కూరపాటి పూర్ణ సంపత్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సురేందర్ ను ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు. అలాగే హనుమకొండ వరంగల్ జిల్లా కమిటీలు కూడా వేయడం జరిగింది అని పుప్పాల రజనీకాంత్ తెలియజేశారు.






## ఉపాధ్యాయులు శిక్షణలను సద్వినియోగం చేసుకొని నూతన పద్ధతుల పట్ల అవగాహన పెంచుకోవాలి

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మే 13:*

హనుమకొండ జిల్లాలో మొదటి దశకు చెందిన ఉపాధ్యాయుల శిక్షణ ఈరోజు స్కిల్ స్పార్క్స్ పాఠశాల భీమారం నందు ప్రారంభమైంది . ఈ శిక్షణలను ఉద్దేశించి ప్రారంభ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి వాసంతి పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి పలు విషయాలను తెలియజేశారు. శిక్షణకు అందరూ ఉపాధ్యాయులు సమయపాలన



పాటించాలని, ఆన్లైన్ ద్వారా తమ హాజరు నమోదు చేసుకోవాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే తన దృష్టికి తేవాలని తెలిపారు. శిక్షణలో అధునాతన బోధనా పద్ధతుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం విద్యార్థుల యొక్క ఐ.క్యూ లెవెల్స్ పెరిగినందున వాటిని గమనించి ఉపాధ్యాయులు తమ సబ్జెక్టును మెరుగు పరుచుకోవాలని ఆమె తెలియజేశారు. బోధనా పద్ధతుల మీద ,సబ్జెక్టు మెరుగుదల మీద,ఐ సి టి పై, జీవన నైపుణ్యాల పై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమములో డైట్ ప్రిన్సిపాల్ డా. అబ్దుల్ హై, గుణాత్మక విద్య సమన్వయకులు ఏ శ్రీనివాస్ , కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి , సెంటర్ ఇన్చార్జులు, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సబ్జెక్టుల వారీగా ప్రాథమిక స్థాయి రిసోర్స్ పర్సన్లు 107, ప్రాథమిక స్థాయి ఉర్దూ మీడియం టీచర్లు, 36, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు 29,మంది, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు 108 మంది, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు 119 మంది, ఆంగ్ల ఉపాధ్యాయులు 94 మంది, మొత్తము 506 మంది ఉపాధ్యాయులు మొదటి దశ శిక్షణ పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో శ్రీనివాస రామానుజన్ స్కూల్ జయకేతనం

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 13 :*

హనుమకొండ పట్టణంలోని శ్రీ రామానుజన్ సీబీఎస్ఈ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం ప్రకటించిన ఫలితాలలో శ్రీ లక్ష్మీ ప్రియకు 500 మార్కులకు గాను 389 మార్కులు, ఆర్యన్ కు 380 మార్కులు, బిట్టు నాయక్ కు 375 మార్కులు, వర్షినికి 369 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా పాఠశాల మిగతా విద్యార్థులు 300 పైగా మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. సబ్జెక్టు వైస్ గా మార్కులు సాధించిన విద్యార్థుల్లో.. తెలుగులో 90, ఇంగ్లీషులో 86, మ్యాస్ 80, సైన్స్ లో 81, అలాగే సోషల్ లో 81 మార్కులు సాధించి రామానుజన్ స్కూల్ టాపర్ గా నిలిచారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ముచ్చరాజిరెడ్డి మరియు కరస్పాండెంట్ ముచ్చ అరుణ విద్యార్థులనుఅభినందించారు. అదేవిధంగా ఏపీసీ సభ్యులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను అభినందించి, ఉన్నత స్థాయిగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయ బృందం తదితరులు



# కాటాపురంరోడ్డుకు శిథిలావస్థ లో కల్వర్టులు!!

**ప్రయణికులకు ఇబ్బందికరంగా మారెను,**

**ఆర్ అండ్ బి అధికారులకు పట్టీంపేది,**

తాడ్వాయి(ప్రభాతవార్త మే 13



కాటాపురం రోడ్డుకు ఉన్నటువంటి కల్వర్టులు శిథీలావస్థకు చేరాయి. ఎప్పుడో 40 ఏండ్లకిందట నిర్మించారు అప్పటినుంచి ఇప్పటిదాక రోడ్డుబాగు చేయలేదు కల్వర్టులను నీర్మించలేదు. బంజర ఎల్లాపురం ,ఇమ్మడిగూడెం, బంజర సమీపంలో ఉన్నటువంటి కల్వర్టులు శిథిలావస్థకు వచ్చికూలుతున్నాయి. గ్రామస్తులు ఊరుకు వెల్లేసమయంలో బస్సులకోసం వేచి ఉంటున్నారు. కల్వర్టులపై కూర్చొని ఉంటారు. అదికాకుండా రోడ్డు పక్కన నిలిచిన వర్షంనీళ్లన్ని కల్వర్టు ద్వారాబయటకు పోయేందుకు దోహదపడతాయి. ఇవి. కూలిపోవడం మూలంగా వర్షంనీరు నిల్వచేరుతుంది. దోమలు వ్యాప్తిచెందుతాయి. ప్రయణికులు కూర్చోకుండా కూలిపోయయి. ఆర్ అండ్ బి శాఖ అధికారులకు పట్టింపే లేకుండాపోయిందంటున్నారు ఇమ్మడిగూడెం నుంచిగల కాటాపురం రోడ్డు తాడ్వాయి దాక ఉంది. బంజర వరకు కొత్తకల్వర్టులు నిర్మించలేదు పనులు చేసిన కాంట్రాక్టర్ మాత్రు పక్షపాతం పట్టినట్లుగా పనులు చేపట్టాడు. ప్రయణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ప్రయణికులు ఆరోపిస్తున్నాయి. మా ఇంటికొస్తె ఏమితెస్తావు,మీయంటికొస్తె ఏమిస్తావు అనే సామెత చందంగా ఆర్ అండ్ బి శాఖ అధికారులు వ్యవహారం మారింది.

# ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో, మంగళవారం ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్నటు వంటి ఐదు రోజుల వృత్యంతర శిక్షణ 13వ తేదీన చల్వాయి మోడల్ స్కూల్ లో ప్రారంభమైనట్లుగా జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని తెలిపారు. ఈ సందర్బంగా ప్రారంభ సమావేశంలో వారు మాట్లాడుతూ, వృత్యంతర శిక్షణ అనేది ఉపాధ్యాయులు వారి యొక్క బోధన సామర్థ్యాన్ని, మెలకువలను మెరుగుపరచుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రతి ఉపాధ్యాయుడు బోధనలోని అంతరార్థాన్ని విద్యలోని ఆశించిన ఫలాల సాధనకు నిత్యం కృషి చేయాలని వారు అన్నారు. ఈ విద్యా సంవత్సరం పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన జరగనుందని, ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాల మరియు మోడల్ స్కూల్ లలో ఐ ఎఫ్ పి ప్యానెల్స్ ద్వారా డిజిటల్ బోధన జరుగుతున్నట్లు వారు తెలిపారు. మరియు అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం లో బోధన జరుగుతుంది. కావున గ్రామస్తులకు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకాన్ని పెంచుతూ 202526 విద్యా సంవత్సరం అత్యధికంగా విద్యార్థుల నమోదు జరిగేట్లుగా కృషి చేయాలని వారు అన్నారు. శిక్షణలో ఉపాధ్యాయులకు స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా టైం ఇన్ మరియు టైం అవుట్ నమోదు చేయవలసి ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని అన్నారు. ఉపాధ్యాయులకు నిర్వహించే ఏ శిక్షణ కార్యక్రమాలైనా అంతిమ లక్ష ్యం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కావున శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో శిక్షణ ఫలాలు విద్యార్థులకు అందేలా, ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం అయ్యేలా, బడిబాట కార్యక్రమం విజయవంతం అయ్యేలా కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, సెంటర్ ఇన్చార్జెస్ అప్పని జయదేవ్, అర్షం రాజు, గుల్లపెల్లి సాంబయ్య, గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి గొంది దివాకర్, స్టేట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ కందాల రామయ్య, మోడల్ స్కూల్ చల్వాయి ప్రిన్సిపల్ కుమార్, ఇంగ్లీష్, గణితం, సోషల్, స్పెషల్ ఎడ్యుకేషన్, ఎస్ జి టి డిఆర్పీలు మరియు సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# విద్వాన్ విద్యార్థికి ఎంసెట్ అత్యుత్తమ ర్యాంక్

**వేదవ్యాస యాజమాన్యాన్ని సన్మానించిన విద్వాన్ బృందం**

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన కంచు దివ్య బి.పి.సి విభాగంలో 5131 ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా వేదవ్యాస ఉన్నత పాఠశాల డైరెక్టర్ పోశాల వీరమల్లు మాట్లాడుతూ.. తను చదివిన వేదవ్యాస పాఠశాలకు, విద్వాన్ జూనియర్ కళాశాలకు వన్నె తెచ్చిందని, చిన్నప్పటి నుండి మా విద్యార్థినీ దివ్య చదువును ఇష్టంతో చదవడమే ఈ విజయానికి కారణమని అన్నారు. అనంతరం విద్వాన్ కళాశాల డైరెక్టర్ ముప్పిడి జగదీశ్వర్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ చూపడమే విద్వాన్ జూనియర్ కళాశాలలో ప్రత్యేకత అని, మా కళాశాలలో ఐఐటీ, నీట్, ఎంసెట్ అత్యున్నత శిక్షణ ఇవ్వడమే ఈ ఫలితాలకు నిదర్శనమని అన్నారు. అనంతరం విద్వాన్ డైరెక్టర్లు బందు వెంకట్, యాట మహిపాల్ రెడ్డి, లెక్చరర్ వెల్దండి సదానందం లు వేదవ్యాస బృందం సూర్యప్రకాశ్, ప్రభాకర్, రాజయ్య, జగదీష్ లను శాలువాతో సత్కరించారు.




# పసర పి.హెచ్. సి, లోఎల్సిడిసి రెండు అనుమానిత కేసులు గుర్తింపు

**భ యం వద్దు : వైద్య ఆరోగ్యశాఖ అధికారులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



పసర మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు కుష్టువ్యాధి ఎల్సిడిసి సర్వే నిర్వహించి ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. పసర ఆరోగ్య కేంద్రంలో అనుమానిత కేసులను పరీక్ష చేయగా రెండు కేసులను గుర్తించారు. నల్ల మచ్చలు, స్పర్శ లేకుండా మొద్దు బారిన, దీర్ఘ కాలికంగా ఉండే పుండ్లు, ఈ వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలన్న ధ్యేయంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టడంతో మరింత లోతుగా సర్వే నిర్వహిస్తున్నమన్నారు. ప్రస్తుతం నమోదైన కేసుల విషయంలో వైద్యాధికారులుపసర డాక్టర్ మధు, డి పి ఎం ఓ సాంబయ్య, ఇబ్బంది లేదనే చెబుతున్నారు. సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ, కేసులు నమోదు విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటున్నారు. సర్వేలో కాకుండా ఎవరైనా ఆస్పత్రులకు వచ్చి పరీక్షలు చేయించుకుంటే కుష్టుగా నిర్ధారణ అయి తే నివారణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతు న్నారు. మల్టీడ్రగ్ థెరిపీ (ఎండీటీ) ద్వారా రోగికి వైద్య సహాయం అందించడంతో కొద్దినెలలల్లోనే పూర్తిగా నయం అవుతుందంటున్నారు. అయినప్పటికీ తమ శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# హనుమాన్ భక్తుల నగర సంకీర్తశ్రీరామ నామస్మరణతో మారుమోగిన గ్రామం

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు మంగళవారం సాయంత్రం గురుస్వాములు పులి కోటయ్య, బేతి సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు ఆంజనేయస్వామి చిత్రపటంతో తిరుగుతూ హనుమాన్ పాటలతో పాటు భజనలు, కోలాటం చేస్తూ గ్రామంలోని పురవిధుల్లో తిరిగారు. కాగా, ఈ నగర సంకీర్తనతో ఎల్లారెడ్డిపల్లి గ్రామంలోని పురవీధులన్నీ రామనామ స్మరణతో మారుమోగాయి. గ్రామస్తులు సైతం ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయస్వామి ఆశీర్వచనాలను పొందడంతోపాటు స్వామి వారి తీర్థప్రసాలను స్వీకరించారు. అనంతరం హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నగర సంకీర్తన కార్యక్రమంలో హనుమాన్ భక్తులు వంశీ, కుమార్, శివుడు, సదానందం, మధు, సాంబయ్య, అశోక్, రవి, రాజు, నరేష్, అశోక్, రంజిత్, కమలాకర్, శ్యాం, బన్నీ, సంపత్, వినయ్, రమ్మీ, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు ధ్వంసం చేసిన అక్రమదారుడు

**నోటీసులు అందజేసిన కార్యదర్శిపై వాదనకు దిగిన వైనం**

అనంతగిరి ప్రభాత వార్త :

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల మోలిక వసతుల కల్పనలో భాగంగా లక్షల రూపాయలు వెచ్చించి సిసి రోడ్లను నిర్మించి ప్రజలకు వసతులు కల్పిస్తుంటే మరోవైపు కబ్జాదారులు రోడ్లను ఆక్రమించి ధ్వంసం చేస్తున్నారు.వివరాలుకు వెళ్తే మండల పరిధిలోని యసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండ ఐదో వార్డు లో ఐదు లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు.గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి రోడ్డుని ధ్వంసం చేసి ప్రహరీ గోడ కట్టేందుకు పనులు చేపట్టాడు.ఇట్టి విషయంపై స్థానికులు సదురు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు.ఈ మేరకు గ్రామ కార్యదర్శి రోడ్డుని ఆక్రమించి ధ్వంసం చేసిన వ్యక్తికి నోటీసులు అందజేశారు.ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడమే కాక నోటీసులు అందజేసినందుకు కార్యదర్శిపైన కబ్జాదారుడు వాదనకు దిగినట్లు సమాచారం.నిత్యం ప్రజలు సంచరించే రోడ్డుని ఆక్రమించి ప్రహరీ గోడ కట్టడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పట్ల ఉన్నత అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



# ఏజెన్సీలో ఏరులైపారుతున్న మద్యం

**విచ్చలవిడిగా బెల్టు షాపుల దందా**

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**

**అధికారుల కను సన్నల్లోనే విక్రయాలు అనే ఆరోపణలు**



ప్రభాతవార్త ఏటూర్ నాగారం:

ఏజెన్సీలో మద్యం ఏరులై పారుతున్న, విచ్చలవిడిగా బెల్ట్ షాపుల దందా జోరుగానిర్వహిస్తూన్నా సంబంధిత అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో అంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఏటూర్ నాగారం మండల కేంద్రంలో మద్యం వ్యాపారులు సిండికేట్ గాఏర్పడి అధిక రేట్లకు మద్యం ను బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ కోట్లకు పడి గెత్తుతూ న్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి మద్యం వ్యాపారులు ఒక్కో బీర్ బాటిల్ పై 20 రూపాయల అధిక రేటుతో బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ న్నారని బెల్ట్ షాపుల నిర్వాహకులు మరొక 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ మద్యం ప్రియులను దోపిడీకి గురి చేస్తున్న ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఏజెన్సీలో మంచినీళ్ల దొరకని గ్రామాలు ఉంటాయేమో గాని మందు దొరకని గ్రామాలు ఉండవని పలువురు చర్చించుకుంటున్నారు బెల్ట్ షాపులు ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలతో యువత మద్యానికి బానిసలై చెడు వ్యసనాలకు దారి తీ స్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి గుడుంబా కేంద్రాలపై దాడులు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు చేపట్టకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, దీంతో మద్యం వ్యాపారులు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారాలు నిర్వహిస్తూ మాకేంటి లే మమ్మల్ని ఎవరు ఏం చేస్తారనే దిమా వ్యక్తం చేస్తు అధిక రేట్లకు మద్యం విక్రయిస్తూ సిండికేట్ దందా నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక రేట్ల మద్యం విక్రయాలను నియంత్రించి, మద్యం వ్యాపారుల ఆగడాలపై అడ్డుకట్ట వేసి బెల్ట్ షాపులను నియంత్రించాలని ఏజెన్సీ ప్రజలు కోరుతున్నారు

# సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ**

వెంకటాపురం ప్రభాతవార్త

కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) వెంకటాపురం మండల కమిటీ సమావేశం కుమ్మరి శీను అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ హాజరైన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈనెల 20న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనికార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ నియంత పాలన కు వ్యతిరేకంగా ఉద్యమించాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సకల కార్మికులు భారత దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధం అవుతున్నారని తెలిపారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నూతన కార్మిక కోడ్ ల పేరుతో నాలుగు కోడ్ లను తీసుకోవచ్చి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం, కార్మికులను టార్గెట్ చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు



అనుకూల నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారూ. కార్మికులకు సమ్మె చేసే హక్కును, ప్రశ్నించే హక్కును, ఉద్యోగ భద్రత హక్కులను, జీతాలు పెంచుకునే హక్కులను, యూనియన్స్ పెట్టుకొనే హక్కులను అన్నివిధాలుగా కార్మికులకు తీవ్రంగా నష్ట పరిచే కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వం విధానాలను వ్యతిరేకించాలని జరుగుతున్న ఈ సమ్మె ను జయప్రదం చేయాలని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న కార్మికులను ఉద్యోగస్తుల ను దోపిడీ చేస్తూ లాభాలు గడిస్తున్న కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూన్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని ఆయన అన్నారు కార్మికులు ఉద్యోగస్తులు చాలీచాలని వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నరని కార్మిక ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన తెలిపారు భారతదేశ అభివృద్ధిలో కార్మిక శ్రమ కీలకపాత్ర పోషిస్తుందని కానీ పాలకవర్గ విధానాల వల్ల శ్రమ కు తగ్గ ఫలితం లేకుండా పోయిందని ఆయన విమర్శించారూ. శ్రమకు విలువలేకుండా చేస్తున్న బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేయకుండా ఆపాలనీ పిలుపునిచ్చారు. కార్మిక వర్గ రక్షణ కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాలు అన్ని ఒక్క తాటి పైకి వచ్చి పోరాటానికి సిద్ధం అవుతున్నాయని అన్నారు. కార్మిక హక్కుల రక్షణ కోసం, ప్రజా శ్రేయస్సు కోసం, ప్రజాస్వామ్య హక్కులను కాపాడటం కోసం, జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొనేలా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మండల కమిటీ సభ్యులు కుమ్మరి శీను కట్ల నర్సింహ చారి చిట్టెం ఆదినారాయణ కంతం సత్యం తోట నాగేశ్వరరావు జమ్మిడి బాబురావు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ నిఘా నీడలో కాకతీయ హరిత హోటల్

**ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి**

ప్రభాతవార్త సుబేదారి:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా రేపటి ప్రపంచ సుందరి మణుల వరంగల్ పర్యటనలో భాగంగా హనుమకొండలోని హరిత హోటల్లో బస చేయనున్నందున హరిత హోటల్ చుట్టూ 200 మంది భద్రత సిబ్బందితో భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు సుబేదారి ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి గారు తెలిపారు.




## పోగొట్టుకున్న ట్యాబ్ ను తిరిగి బాధితురాలికి అప్పగించిన సుబేదారి పోలీసులు

ప్రభాత వార్తా సుబేదారి:



హనుమకొండ లోని స్నేహ నగర్ కి చెందిన గుగులోతు. రిషిక అనే విద్యార్థిని నిన్నటి రోజు అనగా 12/5/25 రోజున హైదరాబాదులో ।శి లీతిగి పరీక్ష రాసి ఈరోజు మధ్యాహ్నం హైదరాబాదు నుండి హనుమకొండ వరకి ఆర్టీసీ బస్ లో ప్రయాణం చేసి సుబేదారి బస్టాప్ వద్ద బస్సు దిగి ఇంటికి చేరుకునే లోగా తన వెంట తీసుకువచ్చిన ట్యాబ్ కనిపించలేదు. వెంటనే సుబేదారి పోలీస్ స్టేషన్ కి వెళ్లి సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డికి దరఖాస్తు చేయగా సుబేదారి ఎస్సై రామారావు మరియు కానిస్టేబుల్ లియాఖత్ ఆలీ లు వెంటనే స్పందించి గుగులోతు. రిషిక పోగొట్టుకున్న ట్యాబ్ ను త్వరతగతిన చేదించి బాధితురాలికి అప్పగించినది.

# ఏటూర్‌నాగారం వార్త

## ఉచిత కంటి అద్దాల పంపిణీ

ప్రభాతవార్త కేతేపల్లి మే 13

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం రాయపురం గ్రామంలో కంటి ఆసుపత్రి ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం, అనంతరం వారు మాట్లా డుతూ. ఈ ప్రాంత ప్రజలకు ఉషోదయ లేజర్ కంటి ఆస్పత్రి వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు ఇచ్చారు,సిబ్బంది యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఇన్చార్జి, డాక్టర్ సూపర్నెస్ మహేంద్ర, డాక్టర్ బందా సుమన్, ప్రణీత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,సికిందర్ ,అహ్మద్ భాష, ఉషోదయ ఎల్.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న డాక్టర్ల సిబ్బంది, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, రాయపురం చర్చి ఫాదర్ మాదాను బాలస్వామి, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కంపాటి శ్రీను, శివాలయం చైర్మన్ తిరుగుడు జితేందర్. నాయకులు పాల్గొన్నారు.

## సునీతారావు పుట్టినరోజు వేడుకలు

నకిరేకల్. ప్రభాతవార్త .మే 13

మంగళవారం రోజు హైదరాబాద్ గాంధీ భవన్‌లో రాష్ట్ర మహి ళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అధ్యక్ష తన జరిగిన తెలంగాణ రాష్ట్ర మహి ళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటిం గ్ లో పాల్గొని అనంతరం తెలం గాణ రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు మొగిలి సునీతారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్

## విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలు బహుకరణ

ప్రభాతవార్త నకిరేకల్ మే 13

ప్రాథమికోన్నత పాఠశాల చందంపల్లి వేసవి శిబిరంలో హాజరవుతున్న చిన్నారులకు నల్లగొండకు చెందిన రిటైర్డ్ టీచర్ నూనె జయ వెంకట నారాయణ డ్రాయింగ్ పుస్తకాలు బహుకరించారు, వేసవి సెలవుల్లో విద్యార్థులు చదువుకు దూరం కాకుండా పాఠ్యాంశాలు పునశ్చరణకు, ఆటపాటలతో సహ పాఠ్యాంశాలు నేర్పించడం సంతోషకరం అని ఈ శిబిరాన్ని ప్రోత్సహించాలని ఈ పుస్తకాలు ,బహుకరించానన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్ధన్ పాల్గొన్నారు,

## మండల వాసికి ప్రొఫెసర్ గా పదోన్నతి

నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:

మండలం రామాపురం గ్రామానికి చెందిన డాక్టర్ వాస ప్రభాకర్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లో అసోసియేటు ప్రొఫెసర్ గా ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వాసా ప్రభాకర్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ కళాశాలల విద్యా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. 25 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన, కామర్స్ విభాగ అధిపతిగా, డిగ్రీ ఆన్లైన్ దోస్త్ డిగ్రీ ప్రవేశాల ప్రత్యేక సెంటర్ కోఆర్డినేటర్ గా గత నాలుగు సంవత్సరాలుగా సేవలు అందించారు. ఖైరతాబాద్ కళాశాల పరీక్షల విభాగ సహా అధిపతిగా అంతర్ విద్యారంగ కృషికి గుర్తింపుగా ప్రొఫెసర్ పదోన్నతి లభించింది. ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన డాక్టర్ వాస ప్రభాకర్ కు , ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు , గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులకు ఉన్నతమైన సేవలు అందించాలన్నారు.

## కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరించాలి

నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:

మున్సిపాలిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికుల సర్వీస్ను క్రమబద్ధీకరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ క్రమబద్ధీకరించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేతనాలను నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వయసు మీద పడుతున్నప్పటికీ సర్వీసు క్రమబద్ధీకరణ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

## మెడికల్ కళాశాలను సందర్శించిన జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్

### -జాటోతు హుస్సేన్‌నాయక్

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని మెడికల్ కళాశాలను జాతీయ ఎస్టీ కమీషన్ మెంబర్ జాటోతు హుస్సేన్‌నాయక్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాలను సందర్శించి మెడికల్ కళాశాలలో మౌళిక సదుపాయాలను కళాశాల యాజమాన్యం, విద్యార్థులను అడిగి తెలుసుకొని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం మెడికల్ కళాశాలలోని ఔట్‌సోర్సింగ్ పోస్టుల్లో జరిగిన అవకతవకలను వెంటనే సూపర్టెంట్ ఒక నివేదిక సమర్పించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కళాశాలలో అశుభ్రతతో నిండి ఉండగా దానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహరాములు, కంటెస్టెండ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్‌సింగ్(చిన్న), ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం అంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, అన్ని మండల అధ్యక్షులు జిల్లా నాయకులు బిజెపి కార్యకర్తలు అన్ని మోర్చా అధ్యక్షుడు ఆయన వెంట పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి అశోక్‌నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడి బహిష్కరణ

ఖానాపురం, మే 13, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నుండి ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్డి శ్రీనివాస్‌ను మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి బహిష్కరించారు. అందుకు గల కారణాలు వారు వివరిస్తూ అక్కడ గ్రామ పార్టీ అధ్యక్షులుగా వ్యవమరిస్తున్న ఎల్డి శ్రీనివాస్ అశోక్‌నగర్ గ్రామంలో అన్నీ నేనే అని వ్యవహరిస్తూ కొంత మంది వ్యక్తులకు మాత్రం వంతపాడుతూ కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతిష్టకు భంగం కలిస్తున్నాడన్నారు. మండల పార్టీ ఏ కార్యక్రమం తీసుకున్నా అట్టి కార్యక్రమాలను దిక్కరిస్తున్నాడన్నారు. అశోకనగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభిమాని వారి తండ్రి పేరున కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి విరాళంగా ఇస్తే గ్రామాధ్యక్షుడనే అహంకారంతో అట్టి డబ్బులు అతని వద్ద పెట్టుకొని మాధవరెడ్డి ఎన్నికల ఖర్చులు పెట్టాలని కాకి లెక్కలు చెప్పి రెండు లక్షల వరకు డబ్బు లెక్కచూపలేదన్నారు. కొంత మంది వ్యక్తుల ప్రోద్భలంతో మండల పార్టీని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని అగౌరవ పరిచేలా వ్యవహరిస్తున్నందున ఇతనిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు, గ్రామ కమిటిని కూడా రద్దు పరుస్తున్నట్లు తెలిపారు. త్వరలో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి విధేయులుగా ఉన్న వ్యక్తులతో నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యులు చెడిపాక ఉపేందర్, వీరమనేని సాగర్‌రావు, కోరె రాములు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని నవీన్, పిండి కుమార్, కృష్ణలతో తదితరులు పాల్గొన్నారు.

## పసరలో ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన

గోవిందరావుపేట ప్రభాతవార్త.

పసర రామాలయంలో హనుమాన్ దీక్ష మండలి ఆధ్వర్యంలో నగర సంకీర్తన మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ స్వామి ఆలయంలో అభిషేకం పూజలు నిర్వహించారు. నగర సంకీర్తన పసర హనుమాన్ దేవాలయం నుండి పసర పాతూర్, మొదలుకొని, 14 వార్డులలో, గ్రామవీధులలో తిరిగి, పసర నాగారం, పసర రాంపూర్, వరకు కొనసాగింది. నగర సంకీర్తనకు స్త్రీలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తి భావ గీతాలతో జై శ్రీరామ్ అనే నినాదాలతో వీధులు మారుమోగాయి. హనుమాన్ దీక్ష కమిటీ అధ్యక్షుడు ఎకుల ధనుంజయ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో భక్తి భవాని నింపి కాషాయ జెండాను ఎగరవేయాలని అన్నారు. నగర సంకీర్తనకు వివిధ రకాలుగా సహకరించిన దాతలకు ఆ భగవంతుని కృప కటాక్షాలు వారి కుటుంబానికి, వారికి కలగాలని కోరారు. బైరి అభిలాష్, మాచర్ల వెంకన్న, కవటం కిరణ్, కుమారస్వామి, గండు రాంబాబు ఉన్నారు.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

### - ఆధునిక పద్ధతులను పాటించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, మే 13 ప్రభాతవార్త :



రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచి గుణాత్మక విద్య అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం నుండి ఐదు రోజులపాటు స్థానిక క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాస్థాయి టీచర్స్ వృత్యంతర శిక్షణ (జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ, ఆదర్శ, తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ కొడకండ్ల, కేజీబీవీ పాఠశాలల టీచర్)ల ప్రారంభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠ్యంశాల బోధనలో విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహద పడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ తీసుకున్న శిక్షణ మెలుకువలను పాఠశాలస్థాయికి తీసుకెళ్లి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.సిలబస్ పూర్తి చేయడమే కాదు విద్యార్థులకు ఎంత మేరకు అర్థం అయ్యిందో కూడా ఉపాధ్యాయులు చూడాలన్నారు.ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ప్రతీవృత్తిలో మెలకువలు సాధించడానికి తప్పనిసరి అని అలాంటి శిక్షణలు ఉపాధ్యాయులు సద్వినియోగ పరుచుకోని విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్‌ని అందించాలన్నారు. పుస్తక పరిజ్ఞానంతోపాటు అధునాతన టెక్నాలజీకి తగ్గట్టు విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించాలన్నారు. జిల్లాలో ప్రతీమండలం నుంచి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు, ఎస్ఏ. గణితం, ఎస్ఏ ఆంగ్లం ఎస్ఏ సాంఘికశాస్త్రం విషయాల నుండి ఉపాధ్యాయులు ఈ శిక్షణకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, ఏఎంవో బి.శ్రీనివాస్, కోర్సు ఇంచార్జ్‌లు మల్లికార్జున్, యాదగిరి, ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## కమీషనర్ల నియామకం హర్షనీయం

### -టిడివివి జిల్లా కార్యదర్శి సాంబయ్య

నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం 2005 సమాచార నలుగు కమీషనర్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం హర్షనీయమని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం 2005 సమాచార కమీషనర్ల నలుగురిలో ఖమ్మం జిల్లావాసి అయిన పీవీ శ్రీనివాసరావు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. విద్యా సంఘాలలో అనేకమైనటువంటి విద్య సమస్యల పట్ల వాటి పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించిన మహానుభావుడు శ్రీనివాసరావు అని గుర్తు చేశారు. తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు అనేక ఎలక్ట్రానిక్ మీడియాలలో అంచలంచలుగా ఎదిగినటువంటి వ్యక్తి సామాజిక దృక్పథం సామాజి సమస్యల పట్ల నితయం పోరాటం నిర్వహించిన వ్యక్తి శ్రీనివాసరావు అని ఆయన గుర్తు చేశారు. ఈయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాచార కమీషనర్‌గా ఎంపిక చేయడం అర్షనీయమని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపడంతో పాటు శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నల్లబెల్లి, మే 13, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అభ్యసించడం ద్వారా నాణ్యమైన విద్య, ఉచిత భోజనం, రవాణా సౌకర్యం, పుస్తకాలతో పాటు ప్రభుత్వ ప్రోత్సహకాలు అందిపుచ్చుకోవచ్చని కొండైలయ్యపల్లి మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడుత రాజేందర్ అన్నారు. మంగళవారం బడిబాటలో భాగంగా కొండైలయ్యపల్లి గ్రామ పరిధిలో ఐదు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల యొక్క ఆవశ్యకతను తెలియజేసి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫామ్స్, సన్నబియ్యంతో మధ్యాహ్నాహోజనం, వారికి మూడు కోడిగుడ్ల, రాగిజావ, అర్హత, అనుభవం, అంఖితభావం గల ఉపాధ్యాయులచే విద్యాబోధన విశాలమైన తరగతి గదులు, గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవితకు పునాదులు వేయాల్సిందిగా తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడుత రాజేందర్, ఉపాధ్యాయులు పోరిక రవికుమార్‌లకు కరపత్రాలు పంపిణి చేశారు.



## అక్షరాస్యత అంతరాన్ని తగ్గించాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



అక్షరాస్య తలో అంతరాన్ని తగ్గించేలా లక్ష్యాన్ని అధిగమించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. మంగళవారం కలెక్టరెట్‌లోని కాన్ఫెరెన్స్ హాల్‌లో ఎన్ఐఎల్‌పి (న్యూ ఇండియా లిటరసి ప్రోగ్రాం) అక్షరాస్యతా కార్యక్రమం మీద డీఆర్‌డీఏ / ఎస్ఇఆర్‌పి, టిఓఎస్ఎస్ ( తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ), మహిళా శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖల సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడతూ లక్ష్యసాధనకు అవలంభించాల్సిన కార్యాచరణ గురించి తెలియజేశారు. మన జిల్లాలో స్త్రీ పురుషుల అక్షరాస్యత శాతంలో 19శాతం అంతరం ఉందని, అదిపూర్తిగా తగ్గాలని, అందుకు మన జిల్లా యంత్రాంగం మొత్తం ఈ కార్యక్రమానికి అవసరమాయ్యే సహకారం అందింస్తుందన్నారు. ఇందుకుగాను చదువురాని వారి, మధ్యలో బడిమానేసిన వారి వివరాలసర్వే ఈనెల 19లోగా పూర్తి చెయ్యాలని, ఆ వివరాలు జిల్లా విద్యాశాఖ, వయోజన విద్యాశాఖతో పంచుకోవాలని సూచించారు.ప్రతి 15రోజులకి మండలస్థాయిలో సమావేశం పెట్టుకోవాలన్నారు.జిల్లా స్థాయిలో నెలకో సమావేశం నిర్వహించాలని, ప్రతీ సర్వేయర్ 35మంది చదువురాని వారిని గుర్తించి, 4స్వచ్ఛంద బోధకులని గుర్తించాలని చెప్పారు. తద్వారా మన జిల్లా నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించాలని, వయోజనుల అక్షరాస్యత పెంచాలని, 14ఏళ్ళు నిండిన బడి మానేసిన పిల్లల్ని ఓపెన్ స్కూల్‌లో చేర్చాలని, 15 ఏళ్ళు నిండి పదవ తరగతి పూర్తి చేసిన వారిని ఓపెన్‌ఇంటర్‌లో చేర్పించాలన్నారు.అలాగే జిల్లాలో పాఠశాల విద్యార్థులకు ఇవ్వాల్సిన ఏకరూప దుస్తుల తయారీ వివరాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు .జిల్లా విద్యాధికారి టీఓఎస్ఎస్ లో చేరెందుకు అర్హతలు, అందులో సౌకర్యాలు వివరించారు, అక్షరాస్యత శాతం పెంచేదిశగా విద్యాశాఖ పూర్తిగా సహకరిస్తుంది అని వివరించారు. ఈ సందర్భంగా వయోజన విద్యా ఏపీఓ విజయ్ కుమార్‌రెడ్డి కార్యక్రమాల లక్ష్యాలు, వివరాలు అందచేశారు. డీఆర్‌డీఓ, డిడబ్ల్యుఓ జిల్లా విద్యాశాఖ కార్యాలయ కమ్యూనిటీ మొబైలిసింగ్ వింగ్ తరఫున నాగరాజు, మండల విద్యాధికారులు, డీఆర్‌డీఏ అధికారులు, సెర్ఫ్ జిల్లా సమాఖ్య అధ్యక్షులు, మండల సమాఖ్య అధ్యక్షులు పాల్గొని వారి అభిప్రాయాలు, సూచనలు తెలియచేశారు.

# స్వయం ఉపాధితో మహిళల ఆర్థిక అభివృద్ధి

### ముల్కనూర్ సొసైటీ, మహిళా డైరీస్ఫూర్తి: ఎమ్మెల్యే రేవూరి

*భీమదేవరపల్లి మే 13 ప్రభాతవార్త:*

ముల్కనూర్ మహిళా స్వకృషి డైరీ ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు. మంగళ రోజున ఎమ్మెల్యే రేవూరితో హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు లకు డైరీలో పాల ఉత్పత్తి పాల సేకరణ పాల పదార్థాలు తయారు చేసే విధానం చూపించిన అనంతరం డాక్యుమెంటరీ చిత్రం ద్వారా డైరీ ఏర్పాటు డైలీ జీఎం భాస్కర్ రెడ్డి వివరించిన అనంతరం ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం లో డైరీ ఏర్పాటుకు ముల్కనూర్ మహిళా డైరీ స్ఫూర్తి అని, అదేవిధంగా రైతులు నాణ్యమైన విత్తనాల సేకరణ, పండించే విధానంలో గురించి ముల్కనూర్ సొసైటీ స్ఫూర్తి అని అన్నారు. పరకాల నియోజకవర్గం లోని మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం లాదేల్లా, సంగం, మండలాల్లో మహిళలకు ముఖ్యంగా డైయి రీ, స్కిల్ డెవలప్మెంట్, కుట్టు మిషన్, వాటిపై మండల సమైక్య ద్వారా శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో 6 యూనిట్లు ప్రతి యూనిట్ లో 45 మంది మహిళలతో శిక్షణ నిర్వహించి మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం ద్వారా సహకరిస్తున్నామని తెలిపారు. పరకాల ప్రాంతంలో ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసి ఐటి ,మెకానిజం, గార్మెంట్స్ పై శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేస్తున్నామన్నారు. యువ వికాస పథకం ద్వారా. ఎస్సీ కార్పొరేషన్ మహిళలకు రుణం సహకారం అందించి మహిళా డైరీ ని ఏర్పాటుచేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. నాణ్యమైన విత్తనాల సేకరణ, పండించే విధానం, స్వల్ప పెట్టుబడి తో వ్యవసాయం చేయడానికి రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం సొసైటీ స్ఫూర్తిగా అడిగా అన్నారు. మహిళా డైరీ లో పాల ప్యాకెట్స్,పాలు ఉత్పత్తి పదార్థాలు, తయారు చేసే విధానాన్ని చూసి, డైరీ నిర్వహణ గురించి తెలుసుకొని డైరీ జీఎంను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిపిఎం, ఎమ్మార్వో ప్రవీణ్, ఎంపీడీవో వీరేశం ఏపీఎం దేవానంద్ తదితర మండల జిల్లా యంత్రాంగం, మహిళా డైరీ సిబ్బంది పాల్గొన్నారు



## సీబీఎస్సీ ఫలితాలలో ఏకశిలా విద్యాసంస్థల విజయకేతనం

### విద్యార్థులను అభినందించిన చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

మంగళవారం ప్రకటించిన సీబీఎస్ఈ ఫలితాలలో ఏకశిలా సీబీఎస్ఈ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మొన్న ఇంటర్, నిన్న పదవ తరగతి, నేడు సీబీఎస్ఈ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించి మా ఏకశిలా విద్యాసంస్థలు విజయకేతనం ఎగురవేసాయి అని తెలిపారు.అత్యుత్తమ స్థాయి విద్యాబోధన, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, అంకితభావం గల ఉపాధ్యాయులు, విద్యా విధానానికి అనుకూలంగా వనరులను సమకూర్చడం మా ఏకశిలా విద్యాసంస్థల విజయ రహస్యాలని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విద్యకు, జీవితంలో ఎదుగుదలకు అవసరమయ్యే నైపుణ్యాలను జోడించి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలన్నదే మా ఏకశిలా విద్యాసంస్థల సంకల్పం అన్నారు. మంచి మార్కులు సాధించినటువంటి విద్యార్థినీ విద్యార్థులను అభినందించి జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని కృషి, పట్టుదలతో తమ తల్లిదండ్రులు కలలను నెరవేర్చాలని తెలిపారు.మా విద్యార్థులు సాధించిన అత్యుత్తమ మార్కులుఎం సాయి హాసిని (487) బీ.గి వ్ని 28139504 ఎల్ సౌమిత (486) బీ.గి వ్ని 28139502 పి సాయి పార్ణిక్ (483) బీ.గి వ్ని 28139557 లు అత్యధిక మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను తిరుపతిరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యా సంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి , శ్రీమతి గౌరు సువిజా తిరుపతిరెడ్డి, ముచ్చ జితేందర్ రెడ్డి, గౌరు రిశ్విక్ రెడ్డి , దినేష్ రెడ్డి ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## త్రినగరాన్ని సుందరం గా తీర్చిదిద్దండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### హన్మకొండ వరంగల్ నగరాల్లో శానిటేషన్ తనిఖీలు....

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

త్రినగరాన్ని సుందరం గా తీర్చిదిద్దాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మిస్ వరల్డ్ 2025 అందగత్తెల పర్యటన నేపథ్యం లో ముందస్తుగా హనమకొండ, వరంగల్ నగరాల్లో కమిషనర్ సోమవారం క్షేత్ర స్తాయి లో శానిటేషన్, హార్టికల్చర్ విభాగాల తనిఖీలు నిర్వహించి సమర్థవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ 2025 పోటీలో పాల్గొంటున్న అందగత్తెఈ నెల 14న వరంగల్ హనమకొండ నగరాల్లో పర్యటన జరుగుతొందని ఇందుకోసం నగరాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం అత్యంత ప్రధానమని, ముఖ్యంగా సెంట్రల్ మీడియన్ లు ప్రధాన కూడళ్ల ను శుభ్రం గా ఉండేలా చూడడం తో పాటు నగరమంతటా సుందరీకరణ పనులపై దృష్టి సారించాలనివరంగల్ ను గ్లోబల్ స్థాయిలో పరిశుభ్రమైన, పచ్చదనంతో పరిడవిల్లేలా సుందరీమణుల కు స్వాగతం పలికేలా తీర్చిదిద్దాలని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఎం.హెచ్.ఓ డా. రాజేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మతోన్మాద దోపిడి పాలకులకు వామపక్ష సామాజిక ఐక్యతే ఏకైక మార్గం

### ఓంకార్ పీడిత ప్రజల మహాశక్తి

### ఎం సి పి ఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్

### ఓంకార్ శత జయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలో పాల్గొన్న వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు

*మే 13, ప్రభాతవార్త గీసుకొండ :*

దేశంలో పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలకు మతోన్మాద దోపిడీ వ్యవస్థకు ప్రత్యామ్నాయం వామపక్ష సామాజిక శక్తుల ఐక్య ఉద్యమాలు అని ఎం సి పి ఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. కమ్యూనిస్టుల ఐక్యతకు అమరజీవి మద్దికాయల ఓంకార్ కలలు కన్నాడని అది నిజం చేయడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అసెంబ్లీ టైగర్ ఎం సి పి ఐ (యు )వ్యవస్థాపకులు అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ కామ్రేడ్ గోనె కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అశోక్ ఓంకార్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, ప్రజాకవి జయరాజు, సినీ డైరెక్టర్ బాబ్జి, సిపిఐ ఎంఎల్ యు డెమోక్రసీ అధికార ప్రతినిధి చలపతిరావు, బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్, ఎస్ యు సి ఐ రాష్ట్ర కార్యదర్శి మురహరి తదితరులు మాట్లాడుతూ అమరజీవి ఓంకార్ త్యాగాలు ఆదర్శాలు ప్రతి కమ్యూనిస్టు ఉనికిబుచ్చుకొని ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ దిశలో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని అందరికీ చెందాల్సిన సంపదను పెట్టుబడిదారులకు కట్ట పెడుతున్నారని ప్రజా ఉద్యమాలనుంచి వేస్తున్నారని భద్రత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి మతం అంట కడుతున్నారని ప్రజలకు కనీస అవసరాలు సమకూర్చడంలో కనీస చిత్తశుద్ధి ప్రదర్శించని పాలకులు పోరాడే వారిపై మాత్రం అణిచివేత చర్యలకు పాల్పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ఓంకార్ గారి స్ఫూర్తితో ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి పోరాటాలను నిలబెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పోలి బ్యూరో సభ్యులు కాటం నాగభూషణం, వల్లెపుపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వనం సుధాకర్, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, యువ రచయిత యోజన, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసరెడ్డి, మస్తుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, మంద రవి, కుంభం సుకన్య, తుకారాం నా యక్. లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, వర్ణం వెంకటరెడ్డి, సోమిడి శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి, ఓంకార్ కుటుంబ సభ్యులు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఐక్య ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న బృందం ఇతర కళాకారులు ఆటపాట అలరించాయి.





జనగామ వార్త

# వెరిఫికేషన్ వేగంగా జరగాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తుల వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువవికాసం పథకంకు సంబందించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మీద అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కలెక్టరెట్‌లోని వీడియో కాన్ఫెరెన్స్ హల్ నుండి అన్ని మండలాల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్లతో, హౌసింగ్ పీడీ, బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు, ఎస్సీ కార్పొరేషన్, ఎల్‌డిఎమ్, అన్ని మండలాల ఎంపీడీవోలు, క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను చేస్తున్న అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. ఈ



సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఇందిరమ్మ ఇళ్లకి సంబందించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ మండలాల వారీగా ఎంత మేరకు జరిగిందని క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే వెరిఫికేషన్ అయిన వాటిలో ఎన్ని దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల వెరిఫికేషన్‌ను త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకంకి సంబందించి కలెక్టర్ మాట్లాడుతూ బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అధికారులతో సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్‌ల వారీగా ఉన్న లక్ష్యంకి సంబందించి వచ్చిన దరఖాస్తులలో ఎంత మందివి సిబిల్ స్కోర్ చెక్ చేశారు, ఇంకా ఎంత మందివి చేయాలి, సిబిల్ స్కోర్ వెరిఫికేషన్ పూర్తయిన దరఖాస్తులలో ఎంతమందిని అర్హులుగా గుర్తించారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేసి అర్హులకి సంక్షేమ ఫలాలను అందించాలన్నారు.

## పోలీసులకు పట్టుబడ్డ గొర్ల దొంగలు

*తరిగొప్పుల, మే 13 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండల పరిధిలోని అబ్దుల్ నాగారం గ్రామానికి చెందిన నీల కనకయ్య అనే రైతు తొమ్మిది మేకలు, ఒక గొర్రెను గుర్తు తెలియని దొంగలు రాత్రి సమయంలో కొన్ని నెలలు క్రితం దొంగిలించారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ జి. శ్రీదేవి తమ సిబ్బందితో మంగళవారం గస్తీ నిర్వహిస్తుండగా మరియపురం బస్టాండ్ వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమాన స్పదంగా కనిపించి పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించగా మేకలను దొంగిలించింది తామేనని ఒప్పుకున్నారని, గండికోట సతీష్, రాపోలు వంశీ, కొమ్మరాజుల రాకేష్ అనే ముగ్గురు నిందితుల నుండి దీనికి సంబంధించిన 60వేల రూపాయలను స్వాధీనం చేసుకుని తదుపరి చర్యనిమిత్తం కోర్టులో హాజరు పరచమైనదని ఎస్సై తెలిపారు. ఎవరైనా ఇటువంటి దొంగతనాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## రాజయ్యా.... అబద్ధపు ప్రచారం మానుకోవాలి

*రఘునాథపల్లి, మే 13 ప్రభాతవార్త :*

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అసత్య ఆరోపణలు మానుకోవాలని జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండలం కన్నాయపల్లి గ్రామాన్ని కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. పైలట్ గ్రామంగా ఎన్నికైన కన్నాయపల్లి గ్రామంలో ఎవరులేని సమయంలో రాజయ్య వచ్చి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మొదలు కాలేదనడం సిగ్గుచేటన్నారు. గ్రామంలో మహిళలను అడిగితే తెలుస్తుంది ఇందిరమ్మ ఇల్లు ఎంతవరకు వచ్చాయని అంతేగాని ఏవరు లేని సమయంలో దొంగచాటున రావటం కాదని అన్నారు. 15ఏళ్ల కాలంలో గ్రామంలో ఒక డబుల్‌బెడ్ రూం ఇచ్చావా అని రాజయ్యను వారు ప్రశ్నించారు. మరోసారి అభివృద్ధి ప్రధాత కడియం శ్రీహరిని విమర్శిస్తే ఊర్లలో తిరగనివ్వం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటీసీ బొల్లం అజయ్, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు నామల బుచ్చయ్య, గొరిగి రవి, గాదెమహేందర్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు లోనే శ్రవణ్‌కుమార్. గ్రామశాఖ అధ్యక్షులు అశోక్, ఉపేందర్, రచ్చ సోమనాథ్. మల్లేష్, గూడెల్లి సురేష్, వడ్లకొండ శివప్రసాద్. బాషిపాక కుమార్, గ్రామస్తులు. లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

*తరిగొప్పుల, మే 13 ప్రభాతవార్త :*

జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి సమక్షంలో తరిగొప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని బొంత గట్టు నాగారం బిఆర్ఎస్ పార్టీ నుండి దాదాపు 20మంది కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు, కొమ్మురు ప్రతాపరెడ్డి జనగామ నియోజకవర్గంలో చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మండలధ్యక్షుడు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో యాదగిరి, సాగర్, విజయ్, కనకయ్య, సుంకరి ఐలయ్య, పొన్న బాపురాజు, భాగ్య, రాణి, లక్ష్మి, కవిత, రాజవ్వ, అజయ్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బొంత గట్టునాగారం గ్రామ శాఖ అధ్యక్షుడు నరసింహులు, మండల కార్యదర్శి సుంకరి రాజు, సీనియర్ నాయకులు నామ్ శీను, ఎడ్ల నవీన్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సాంబశివరాజు, సోషల్ మీడియా గ్రామశాఖ కన్వీనర్ సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ పండుగను ఎలాంటి గొడవలు లేకుండా జరుపుకోవాలి

**- సూచనలు చేసిన డీఎస్పీ రెహమాన్**

*కొత్తగూడెం క్రైం, మే 13 - ప్రభాతవార్త:*

వచ్చే నెల 7వ తేదీన బక్రీద్ పండుగ జరగనున్నందున ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్లలో మంగళవారం సాయంత్రం హిందూ, ముస్లిం పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. గొడవలు, అల్లర్లకు తావు లేకుండా బక్రీద్ పండుగ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, టూటౌన్ సీఐ రమేష్‌కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.




# వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగ పర్చుకోవాలి

*తరిగొప్పుల, మే 13 ప్రభాతవార్త :*

తరిగొప్పుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపును పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో అన్నిరకాల వసతులతో పాటు ఫ్రీ బుక్స్, విజ్ఞాన విహారయాత్రలు, జాతీయ పండుగలు, తెలంగాణ సాంప్రదాయ పండుగలు, మూడు జతల యూనిఫామ్స్, ఐ ఎప్‌పి సహకారంతో డిజిటల్ క్లాస్ రూమ్లు, ప్రతి విద్యార్థి సర్వతోముఖాభివృద్ధిలో ప్రత్యేక శ్రద్ధ, వందశాతం ఉత్తీర్ణతతో ప్రభుత్వ పాఠశాల విభాగంలో మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచేలా తర్ఫీదు ఇవ్వడం, విశాలమైన మైదానం, ఉత్తమ విద్య అర్హతలు కలిగిన టీచర్లు విద్యార్థులను సమర్థవంతంగా బోధించడానికి ప్రేరేపించడానికి




అవసరమైన విద్య, అనుభవం, నైపుణ్యాలు, వ్యక్తిత్వ లక్షణాలను కలిగి ఉంటాయని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సమ్మర్ క్యాంపు విద్యార్థులలో సృజనాత్మకత, భాషా నైపుణ్యాలు ధ్యానం, కరాటే, గణిత మూలాలు, యోగ, ఇండోర్ గేమ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొనేందుకు వేసవి శిబిరాలు దోహదం చేస్తాయని, ఒరిగామి కళ అంటే కాగితం మడతపెట్టడం ద్వారా వివిధ రకాల ఆకృతులను తయారు చేసే కళా ప్రక్రియ, ఒరిగామి కళలో, ఒక చతురస్ర కాగితం మడతపెట్టడం ద్వారా అనేకరకాల ఆకృతులు, బొమ్మలు, ఇతర వస్తువులను సృష్టించవచ్చునని, సృజనాత్మకతను పెంపొందించుటకు, శారీరక మానసిక నైపుణ్యాన్ని పెంచుటకు, ఆసక్తిని రేకెత్తించుటకు వినోదాన్ని కలిగించేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుందన్నారు. ఈ శిబిరాన్ని వినియోగించుకుని వ్యక్తిగత నైపుణ్యాలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. విద్యార్థులు లక్ష్యాలను సాధించాలంటే ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఐదేళ్ల నుంచి 18సంవత్సరాల లోపు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెఇపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలెపు విజయ, బీమ్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, నాగపురి వీరస్వామి, యాటెల్లి విక్రాంత్, సీఆర్‌పీ తాటికొండ మహాలక్ష్మి, కన్నారపు అనూష విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మే 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త

దేశంలో మూడోసారి అధికారణ చేపట్టినటువంటి ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడానికి వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సంఘటిత అసంఘటిత రంగంలో ఉన్నటువంటి కార్మిక వర్గం సమ్మెలో పాల్గొనాలని కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా పిలుపునివ్వారు. కార్మిక సంఘాలు ఇచ్చినటువంటి పిలుపులో భాగంగా నర్సంపేట భారత కార్మిక సంఘాల సమైఖ్య ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ కోశాధికారి గొర్రె ప్రదీప్లు మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి కొన్ని చట్టాలను సాధించుకుందని ఉన్న ఈ కార్మిక చట్టాలే నామమాత్రంగా అమలవుతున్నాయి. కేంద్ర బిజెపి పాలకులు ఈ చట్టాలను సైతం రద్దు చేసి నాలుగు లేబర్ కోర్సు గా తెచ్చారు. గత చట్టాలు ఉన్న స్థితిలోనే




కార్మిక వర్గానికి ఉద్యోగ ఉపాధి భద్రత సాంఘీక భద్రత లేదు నిత్యం పెరుగుతున్న నిత్యంసర వస్తువుల ధరలు కార్మికుల ఇతర అవసరాలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగడం లేదని 90 శాతం అసంఘటిత రంగ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ, పెన్షన్ వంటి హక్కులతో పాటు ఇతర చట్టబద్ధ హక్కులు లేవన్నారు. ఆశ అంగన్వాడీ డే మిల్స్ లాంటి స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేఉ వారికి కనీసం వేతనం సాంఘీక భద్రత లేదన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో సంస్థల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్మినెంట్ కార్మికులను తగ్గించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా నియమిస్తున్నాయి. ఎస్ఈజెడ్ స్టార్ట్ ఆఫ్ కంపెనీలు మాల్స్ తదితర సంస్థల్లో కార్మిక చట్టాల అమలుకు మినహాయింపులకు ఇచ్చారు. కార్మికులను కట్టు బానిసలుగా దిగజార్చి కరోనాకాలం నుండి అనేక రాష్ట్రాల్లో 10, 12 గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో నాలుగు లేబర్ కోర్టులను అమలు చేస్తే ఎనిమిది గంటల పనిదినం చట్టబద్ధంగానే రద్దయి 12 అమలులోకి వస్తుందని కనుక కార్మికులను కార్మికుల శ్రమశక్తిని దోపిడి చేసే కార్పొరేట్ సంస్థలను పణంగా పెట్టి కార్మికుల శ్రమశక్తిని కారు చౌప్పుగా దోచుకోవడానికి మరిన్ని అదనపు లాభాలను పోగు చేసుకోవడానికి పని గంటల భారాన్ని పెంచడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలకి అన్ని వర్గాల ప్రజలు మద్దతునిచ్చి అందులో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు అశోక్, కొలిపాక సుధాకర్, రవి, ఐలయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు గడ్డి కృష్ణ, భోగి సారంగపాణి, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## కంఠమహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



శ్రీకంఠమహేశ్వరస్వామి ఎల్లమ్మ వనం, మైసమ్మల దేవాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఇటుకాలపల్లి గ్రామంలో గౌడ సంఘం కుల దేవతలు కంఠమహేశ్వరస్వామి ఎల్లమ్మ వనం, మైసమ్మ తల్లిల ఉత్సవాలలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని పాల్గొని కొబ్బరికాయ కట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ను వినియోగింలోకి తీసుకురావాలి

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన కూరగాయల మార్కెట్ భవనాన్ని వినియోగంలోకి తీసుకొచ్చి కూరగాయల వ్యాపారస్తులకు, వినియోగదారులకు మెరుగౌన సౌకర్యం కల్పించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ నిరూపయోగంగా ఉండడంతో మున్సిపాలిటీ, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కోట్లాది రూపాయలు వచ్చించి గత ఐదు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంవారని తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ వర్షాకాలం సీజన్లోపు మట్టిలో బురదలో నేలపైన పెట్టడానికి వీలు లేదని రోడ్లపై విచ్చలవిడిగా కూరగాయలు అమ్మకుండా ప్రజల సౌకర్యార్థం ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని మరమ్మత్తు పనులను చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈడీఈ ఇంజనీర్ల కూరగాయల, వ్యాపారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో హనుమాన్ భక్తుల జెండా పండుగ

దుగ్గొండి, మే 13, ప్రభాతవార్త



మండలంలోని తిమ్మంపేట గ్రామంలో హనుమాన్ భక్తులు జెండా పండుగను ఘనంగా మంగళవారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో గ్రామ దేవతకు పాలాభిషేకం, జలాభిషేకం చేశారు. ముందుగా అంజనేయస్వామికి టెంకాయ సమర్పించి దేవున్ని వేడుకున్నారు. 41 రోజులు హనుమాన్ భక్తులు ఒక్క పొద్దులు ఉంటారు. భక్తులు భజనలు, పాటలు ఆలపిస్తారు. జెండాలు పట్టుకొని ఊరుమొత్తం తిరిగి తమ కోరికలను తీర్చాలంటూ దేవున్ని వేడుకొని లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం వద్ద జెండాను పెడుతారు. గురుస్వాములు రడం రాజేందర్, భూమ సదయ్య, దొనపాటి ఓంకార్రెడ్డి, గిన్నె భాస్కర్, అనుమాండ్ల దినేష్, పెద్దిరాజు, కొత్తపెల్లి శ్రీనాథ్, రాజయ్య, రాజు, కొత్తపెల్లి శివ, చిన్ని రమేష్, జెట్టబోయిన రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త




ఎంసిపిఐ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఎంసిపిఐ కేంద్ర కమిటి నాయకులు సింగతి సాంబయ్య, రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఎంసిపిఐ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంసిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలు వరంగల్ నగరంలో మే 26, 27, 28వ తేదీల్లో జరుగుతాయని ఇట్టి సభలలో గతంలో పాలక పార్టీలు చేసే వాగ్దానాలు అమలు చేయలేదని వ్యవసాయ కార్మిక విద్యార్థి మహిళ సంఘాల పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అదేవిధంగా ఆపరేషన్ కాఘర్ వెంటనే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం ఒక పార్టీని హత్య చేయడము అమానుషమని దీనిని అందరు ఖండించాలని, కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం మీద రాజీలేని పోరాటాలు చేయాలని, నేడు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం నాలుగు చట్టంగా మార్చిందని, కార్మికుల హక్కులని కాలరాసిందని, దంపతుల కోసం ఫ్యాక్టరీ యాజమాన్యం కోసం కార్మికులని కట్టుబానిసగా ఎట్టి చాకరి చేసుకునే చట్టాలని చేసిందని, కార్మికుల సంక్షేమ పూర్తిగా మరిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలను విజయవంతమవుటకు వ్యాపార, రాజకీయ శ్రేయోభిలాషి వర్గాలు అన్ని విధాల సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ జిల్లా నాయకులు మొగిళిచర్ల సందీప్, పులిచేరు రజిత, సాంబన్న పాలకుర్తి శివరాజు, పట్టణ బాధ్యులు హేమంత్, మధు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి

**-జేడిఎ అనురాధ**

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



రబీలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెంటర్ నిర్వాహకులు సకాలంలో రైతులకు గన్ని బ్యాగులు ఇవ్వాలని అదేవిధంగా వెనువెంటనే కాంటాలు చేపట్టి రైతులకు టక్పట్టీలు ఇవ్వాలన్నారు. కాంటాలు అయిన తర్వాత ధాన్యాన్ని సకాలంలో గోడౌన్లకు తరలించాలన్నారు. ప్రస్తుతం అనుకోకుండా వర్షాలు, ఈదురు గాలులు వస్తున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయనతో పాటు స్థానిక వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, సిబ్బంది ఉన్నారు.

## గుడిసెవాసుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

చెన్నారావుపేట, మే 13, ప్రభాతవార్త



అమీనాబాద్ శివారు పనికర గుట్ట దగ్గర ప్రభుత్వ భూమిలో కడు నిరుపేదలు వేసుకున్న గుడిసెల సమస్యను వెంటనే పరిష్కరించాలని చెన్నారావుపేట తహసీల్దార్ ఫణికుమార్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం అందించారు. అనంతరం సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని నిరుపేదలకు అండగా ఉంటూ గుడిసెలు వేయిస్తే వేసిన గుడిసెలను తొలగించడం జరిగింది. నేడు ఇచ్చిన హామిని ప్రభుత్వ అధికారులు నెరవేర్చి గుడిసెలు వేసుకున్న కడు నిరుపేదలైనటువంటి పేదవారికి తగు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు. లేనిపక్షంలో పేదవారికి న్యాయం జరిగే వరకు దశల వారిగా పోరాటాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మల్లయ్య, కన్నా శంకర్, సావిత్రి, బండారి రాజమ్మ, సాంబయ్య, చెలుకలపల్లి శ్రీనివాస్, సింగం వెంకటలక్ష్మి, ఏలియా బాగతి, బిక్షపతి, పిట్టల బుచ్చమ్మ, చాగంటి స్వరూప, దంతాల సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



పట్టణంలోని 4వ వార్డు సర్వాపురం ఇందిరమ్మ కాలనీలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, డ్రైనేజీ ఇతర పనులను తక్షణమే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ ఏఈ రాజేష్కుమార్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ లేకుండా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి

భూపాలపల్లి, మే 13, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక రావి నారాయణ రెడ్డి భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ నాయకుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సోతుకు ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం కింద రుణాలు ఇచ్చి స్వతగా వ్యాపారం, బిజినెస్ పెట్టుకోవడానికి 50 వేల నుండి నాలుగు లక్షల రూపాయల వరకు అవకాశం కల్పిస్తామని చెప్పి తీరా ఇప్పుడు సిబిల్ స్కోర్ ఉన్నవాళ్ళకు మాత్రమే రుణాలు ఇస్తామని చెప్పడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. రోజు వారి కూలి పనులు చేసుకునే వారికి సిబిల్ స్కోర్ ఈ విధంగా వుంటది అని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం సిబిల్ స్కోర్ నిబంధనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలని లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాల నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు క్యాతరాజు సతీష్, వేముల శ్రీకాంత్, యాకుబ్ పాషా, పీక రవికాంత్, మేడి శ్రీకాంత్, ఒంటేరు రాజేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ 2025 పరీక్ష

భూపాలపల్లి, మే 13, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లాలో నిర్వహించిన పాలిసెట్ 2025 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని జిల్లా సమన్వయకర్త, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు తెలిపారు. మొత్తం భూపాలపల్లి కేంద్రంలో 864 విద్యార్థులు నమోదు చేసుకోగా 824 మంది హాజరయ్యారని 40 మంది గైర్హాజరయ్యారని 95.37!! హాజరు శాతం నమోదయిందని, జిల్లా కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిని స్కార్డ్ బృందం తనిఖీ చేశారని తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించడానికి సహాయపడిన అన్ని విభాగాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# గిగ్ వర్కర్స్ సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి

భూపాలపల్లి, మే 13, ప్రభాతవార్త



గిగ్ (ప్లాట్‌ఫాం) వర్కర్ల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. గిగ్ వర్కర్ల సమస్యల విషయం జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గిగ్ వర్కర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక బిల్లును త్వరలోనే రూపొందించనుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఉంటుందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై ఇప్పటికే ప్రకటన చేసినట్లు కూడా ఆయన తెలిపారు. త్వరలోనే దీనిపై మరింత స్పష్టమైన సమాచారం ఇవ్వనున్నట్లు తెలియజేశారు.

# అర్హతలు ఉన్న వారికే పదవులు వస్తాయి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, మే 13, ప్రభాతవార్త



పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని, పైరవీలతో పదవులు రావని, అర్హతలు ఉన్న వారికే పదవులు వస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి మండల అధ్యక్షుడు రామచంద్రయ్య అధ్యక్షతన జరిగిన సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణే.. కాంగ్రెస్ సిద్ధాంతమని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయని, కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పదవులు రాబోతున్నట్లు గుర్తుచేశారు.

# రెస్క్యూ విభాగంలోకి మహిళా ఉద్యోగులు

భూపాలపల్లి, మే 13, ప్రభాతవార్త

సింగరేణి వ్యాప్తంగా ఉమెన్స్ ఎంప్లాయ్ రెస్క్యూ !! రికవరీ లో శిక్షణ ఇవ్వడం కొరకు సింగరేణిలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు సెలక్షన్ జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మందమర్రి !!కొత్తగూడెం మరియు రామగుండం రెస్క్యూ స్టేషన్లో ఇప్పటికే సెలక్షన్స్ జరిగినవి. ఇందులో భాగంగా భూపాలపల్లి మైన్స్ రెస్క్యూ స్టేషన్ నందు సెలెక్షన్ కొరకు భూపాలపల్లి అన్ని మైన్స్ ల నుండి 23 మంది మహిళ ఉద్యోగులు సెలెక్షన్ లో పాల్గొన్నారని ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జనరల్ మేనేజర్ రెస్క్యూ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. జిఎం గారు మాట్లాడుతూ రెస్క్యూ బృందం లో ఎంపిక కావాలంటే భూగర్భగనులలో పనిచేసే మహిళ ఉద్యోగులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. భూపాలపల్లి జిఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రెస్క్యూ లో చేరేందుకు ముందుకు వచ్చిన మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ఇందులో మేనేజ్మెంట్ ట్రైనీస్, ఫిట్టర్స్, ఎలక్ట్రీషన్స్, జనరల్ అసిస్టెన్స్, మరియు బదిలీ వర్కర్స్, పాల్గొన్నారు. వారికి ఫిజికల్ ఫిట్నెస్ పోటీలు, మరియు జ్ఞాపకశక్తి, మైనింగ్ నాలెడ్జ్, మరియు ప్రథమ చికిత్స మీద అవగాహన టెస్టులు జరిగాయి. ఫిజికల్ ఫిట్నెస్ లో భాగంగా 15 కేజీల శాండ్ బ్యాగ్స్ ను నాలుగు నిమిషాల్లో 30 మీటర్లు ఎన్ని తీసుకొని వెళ్లగలరని అనే అంశం మీద టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో కేటీకే 5 మేనేజ్మెంట్ ట్రైని కల్పన ఈ నాలుగు నిమిషాల లో 16 బ్యాగులు వేయడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలో ఇదే అత్యధికం అన్నారు. రెస్క్యూ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఓ టు జి ఎం ఎస్ కవీంద్ర మాధవరావు , మైన్స్ రిస్క్యూస్టేషన్ ఎస్ ఓ ఎమ్ రాజేందర్ రెడ్డి భూపాలపల్లి ఏరియా ఇన్స్పెక్టర్ తిరుపతి, డాక్టర్ బ్రహ్మయ్య, బ్రిగేడర్స్ పాల్గొన్నారు.






# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల, మే 13 ప్రభాతవార్త :



మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్ గ్రామానికి చెందిన బోడ సారంగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ మేరకు మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంత రం రూ.5 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఈర్ల సహోద ర్, ఉపాధ్యక్షుడు జట్టి రమేష్, అన్న రాజు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చిట్యాల, మే 13 ప్రభాతవార్త :



మండల కేంద్ర శివారు రామ్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు ఆరెపల్లి సమ్మయ్య అనారోగ్యం బారిన పడి హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంగళవారం పరామర్శించారు. వైద్యులను సమ్మయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు . ఆయన వెంట బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు రాజిరెడ్డి , మండల నాయకులు పాండ్రాల వీరస్వామి పెరుమాండ్ల రవీందర్ గౌడ్ లు ఉన్నారు.

# రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలి

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

చిట్యాల, మే 13 ప్రభాతవార్త:



త్వరలో జరగను న్న పంచాయితీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని సత్తా చాటాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలతో సంస్థ గత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సంస్థ గత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, మాసంపల్లి లింగాజి లు హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుండి పార్టీ నిర్మాణం లో సామాజిక న్యాయం పాటించాలని రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ గుర్తు చేసినట్లు వివరించారు. పార్టీ అధిష్ఠానం ఆదేశించిన ప్రకారం ఆచరణలో అమలు చేయాలని కోరారు. వ్యక్తిగత విభేదాలకు వెళ్లకుండా పార్టీ సిద్ధాంతాల ప్రకారం వ్యవహరించాలని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే వారికి సముచిత గుర్తింపు ఉంటుందని గుర్తు చేశారు. అనంతరం అనంతరం 26 మంది లబ్ధిదారులకు మంజూరైన 9.50 లక్షల విలువ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల , గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



బయ్యారం,మే13,(ప్రభాతవార్త): యువత వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీనర్సింహపురం గ్రామంలో ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌లను జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా, మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని అన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల నేరప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు చదువు, ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షణ ఉంటాయన్నారు. మాదక ద్రవ్యాల, మత్తుపదార్థాల వ్యతిరేక సదస్సుల నిర్వహణలో ప్రభుత్వ సహకారం తప్పనిసరిగా ఉంటుందని, జిల్లాను డ్రగ్స్, గుట్కారహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, జిల్లావ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

## గొంతులో ఎముక ఇరుక్కొని వృద్ధుడు మృతి

మరిపెడ,మే13,(ప్రభాతవార్త):



మాంసాహారం తింటున్న క్రమంలో ఎముక గొంతులో ఇరుక్కొని వృద్ధుడు మృతిచెందిన సంఘటన మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని కొత్తతండాలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల శివారు బండతండాకు చెందిన జాటోతు లక్ష్మణ్(68)తన బంధువులైన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని కొత్తతండాలో బంధువుల పండుగ నిర్వహిస్తుండగా వచ్చారు. ఈ క్రమంలో మధ్యాహ్నం భోజన చేస్తుండగా ప్రమాదవశాత్తు గొంతులో ఎముక ఇరుక్కొని అస్వస్థతకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వడదెబ్బ తగులకుండా అవగాహన కల్పించాలి

**-తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి**

మరిపెడ,మే13,(ప్రభాతవార్త):




మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వడదెబ్బ తగులకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని తొర్రూరు ఉప వైద్యాధికారి డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మొదటి మూడు నెలల్లో ప్రభుత్వ దవాఖానలో నమోదు అయ్యేలా చూడాలని, ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి బుధవారం, శనివారాల్లో పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ క్రమం తప్పకుండా ఇచ్చి ఆన్‌లైన్‌లో నమోదు అయ్యేలా చూడాలన్నారు. టి.బి జబ్బు ఉన్న వారిని గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడేలా చూడాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్ ఉన్నవారికి మందులు అందజేయాలన్నారు. డైయాగ్నోస్టిక్ సెంటర్‌కు రక్తనమూనాలు పంపాలన్నారు. అదేవిధంగా ప్రతి మంగళ, శుక్రవారం నాడు డ్రైడే పాటించాలన్నారు. ఈ తనిఖీల్లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ రవి, డిప్యూటి పారామెడికల్ అధికారి వనాకర్‌రెడ్డి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ విద్యాసాగర్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మి, మాధవి, అనిత, పద్మ, స్వర్ణ, వీరయ్య, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

మాడుగులపల్లి, మే 13(ప్రభాత వార్త)

అధిక ఎండల తీవ్రత వలన మండలం లోని, తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపు దాసు చిన్న ముత్తయ్య (65) తన వ్యవసాయ భూమి వద్దకు ఎండలో వెళ్లి రావడం వలన, వడదెబ్బ తగిలి, అస్వస్థతకు గురై,మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. విషయం తెలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నాయకులు గడ్డం శ్యాం సుందర్ రెడ్డి జెర్రి పోతుల రాములు గౌడ్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు.

## సీఎం సహాయనిధి.. పేదలకు వరం

చిట్యాల రూరల్, మే 13, (ప్రభాతవార్త :



పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది.. సంబంధిత పత్రాలతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నల్లవెల్లి నర్సింహా రూ.28వేలు, బర్రె చంద్రకళ రూ. 25వేలు, ఆనగంటి సాయిలు రూ. 15వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన పార్టీ శ్రేణులతో కలిసి అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం డైరెక్టర్ ఏర్పుల నరసింహ, తెల్సూరి సైదులు, నల్లవెల్లి బుగ్గయ్య, ఏర్పుల వెంకన్న, కురు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త :చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేవరకొండ సుదర్శన్ చారి ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.22వేలు విలువైన చెక్కు మంజూరయ్యాయి. ఈ చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సుందర్ యాదవ్ ఆపార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం లబ్ధిదారుడి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యం గురైన బాధిత కుటుంబాలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటేశం యాదవ్, గంధం రాజ్ కుమార్, గురిజ యాదగిరి, దేశపాక మధు, పొలిమెర పరమేష్, గంగదేవి నరసింహ, పచ్చిపాల శంకర్, ముక్కాముల యాదయ్య, బూడిద సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## తోట బిక్షం స్ఫూర్తితో కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,మే13,(ప్రభాతవార్త):



తోటబిక్షం స్ఫూర్తితో జిల్లాలో కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 20న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్‌లు పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట బిక్షం 4వ వర్ధంతి సందర్భంగా తోట శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ తోట బిక్షం క్రమశిక్షణ కలిగిన నాయకుడని ఎన్ని నిర్బంధాలు ఎదురైనా అధిగమించి ప్రజల పక్షాన నిలబడ్డారని కొనియాడారు. ఎర్రజెండా విశ్వసనీయ నేతగా తోట బిక్షం ఉన్నారని ఆయన మృతి పేద ప్రజలకు, కార్మిక వర్గానికి, కమ్యూనిస్టు పోరాటాలకు తీరని లోటన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నేపథ్యంలో చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, రావుల రాజు, హేమనాయక్, తోట యాకయ్య, మల్లయ్య, కోటేశ్వరరావు, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దద్వాయిల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మే13,(ప్రభాతవార్త):

దద్వాయిల సమస్యలను పరిష్కరించాలని దద్వాయి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.సురేందర్‌రెడ్డి కోరారు. ఇటీవల బాధ్యతలు తీసుకున్న మార్కెటింగ్ శాఖ నూతన డైరెక్టర్ సురేందర్ మోహన్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో కలిసి సంబంధిత వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన నూతన డైరెక్టర్ దద్వాయిల న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరిస్తానన్నారు. ఈ మేరకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మార్కెటింగ్‌శాఖ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు చిలుక నర్సింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో దద్వాయి సంఘం రాష్ట్ర సెక్రటరీ రవికుమార్, ట్రెజరర్ వీరన్నలు ఉన్నారు.



తొర్రూరు వార్త

# వైభోవంగా లక్ష్మినర్సింహస్వామి జాతర

**తోరణ మహోత్సవంతో ప్రారంభం**

**నేడు స్వామివారి కళ్యాణం,**

**రేపు బండ్లు తిరుగుట**

నెల్లికుదురు,మే 13, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం గ్రామ కోరగుట్టపై వెలిసిన శ్రీలక్ష్మినర్సింహస్వామి జాతర,కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు వరుసగా మూడు రోజులపాటు అంగరంగ వైభోవంగా నిర్వహించడం జరుగుతుందని, స్వామివారి జాతర ఉత్సవాల్లో బాగంగా మంగళవారం తోరణ మహోత్సవ కార్యక్రమంతో కార్యక్రమాలు మొదలౌతున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ మద్దినేని ఐలయ్య తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....నేడు అనగా బుధవారం లక్ష్మినర్సింహస్వామి కళ్యాణ మహోత్సవంనకు మండలంలోని వివిధ గ్రామాల నుండి వందలాధిమంది భక్తుల విచ్చేయనున్న సందర్భంగా భక్తులు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి వసతి,మహా అన్నధాన కార్యక్రమాలతోపాటు గురువారం బండ్లు తిరిగే కార్యక్రమాలకు తగిన ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.స్వామివారి కళ్యాణానికి స్దానిక ఎమ్మెల్యే మురళినాయక్,డిసిసి జిల్లా అద్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్ రెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మెన్ వద్ది నాగరాజు,ఆలయ కమిటీ సభ్యులు సామకూరి నరేష్,వనగండ్ల సుధాకర్,బానోతు సుధాకర్,పొన్నం మహేష్‌లతోపాటు పంచాయతీ కార్యదర్శి మణిధీప్,ఆలయ అర్చకులు శఠగోపం లక్ష్మినర్సింహచార్యులు,బండి గుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.1లక్ష విలువైన బెల్లం,పటిక పట్టివేత : ఎస్సై రమేష్‌బాబు

**ముగ్గురిపై కేసు నమోదు**

నెల్లికుదురు,మే 13, ప్రభాతవార్త



పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో మండలంలోని కాచికల్ క్రాస్‌రోడ్డు వద్ద బజాజ్ ఆటోపై తీసుకెళ్తున్న 10 భస్తాల నల్లబెల్లం,10 భస్తాల పటికను పట్టుకున్నట్లు స్దానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.మంగళవారం ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... నమ్మదగిన సమాచారం మేరకు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అనుమానిత వ్యక్తుల వద్దను పట్టుకుని వారినుండి రూ.1లక్ష విలువైన నల్లబెల్లం,బెల్లం స్వాధీనం చేసుకుని విచారించగా 1) నెల్లికుదురు మండలం,భూక్య దాన్య తండాకు చెందన భూక్య వినోద్ తండ్రి బాల 2) మహబాద్ వీరారం తండాకు చెందిన జాతోతు రవి 3) మహబాద్ మల్యాల చొక్లా తండాకు చెందిన గుగులోతు అశోక్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నెల్లికుదురు,మే 13, ప్రభాతవార్త



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను ఏఐటియుసీ జిల్లా కార్యదర్శి రేషన్‌పల్లి నవీన్‌కుమార్ చేతుల మీదుగా స్దాని విశ్రాంతి భవనంలో సిఐటియు,ఏఐటియుసీ,ఐఎఫ్‌టియు నాయకులతో కలిసి మంగళవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఈ నెల 20జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు బారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసీ, ఐఎఫ్‌టియు నాయకులు ఇసంపెల్లి సైదులు, బాబుగౌడ్, వరిపెల్లి వెంకన్న, ఆలకుంట్ల సాయిలు,లింగన్న,చిర్ర వెంకన్న,చిర్ర లక్ష్మి నర్సమ్మ, చిర్ర సత్యనారాయణ,ఇరుగు నాగన్న,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగించి అద్భుతాలు సృష్టించాలి

**మండల తాసిల్దార్ కే రవీందర్**

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 13



వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ఉపయోగించి అద్భుతాలు సృష్టించాలని మండల తాసిల్దార్ కే రవీందర్ విద్యార్థులకు సూచించారు మండల కేంద్రంలో వ్యవసాయ కళాశాల వరంగల్ వారి జాతీయ సేవా పథకం లో భాగంగా ముగింపు కార్యక్రమం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సేంద్రీయ వ్యవసాయం, వాటర్ హార్వెస్ట్ సిస్టం, తేనె పురుగుల పెంపకం, సమగ్ర వ్యవసాయం పై పలు నమూనాలను పరిశీలించి వీటిపై విద్యార్థులకు ఉన్న అవగాహన గురించి అడిగి తెలుసుకుని ఉత్తమ వాలంటీర్లు హనుమాండ్ల కిరణ్, శ్రీరాం లకు మెమొంటొ అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, గోపిక వ్యవసాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బ్రెయిన్ సర్జరీ కోసం రెండు లక్షల ఎల్‌ఓసి అందజేత

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 13



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బాధితునికి ఆపన్నహస్తం అందించిన ఘటన మండల కేంద్రానికి చెందిన కుంచాల పుల్లయ్య కుమారుడు లక్ష్మణ్ రాజ్ అనారోగ్యానికి గురి కాగా నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు విషయం తెలుసుకున్న ఎంపీ వెంటనే వైద్యులతో మాట్లాడి తనకు అవసరమైన బ్రెయిన్ సర్జరీ కోసం రెండు లక్షల రూపాయల ఎల్‌ఓసిని ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి తన పిఎ ద్వారా అందుకు సంబంధించిన పత్రాన్ని బాధితుడి భార్య జ్యోతి కి మంగళవారం అందజేశారు వెంటనే స్పందించిన ఎంపీ రవిచంద్రకు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, మే 13, ప్రభాతవార్త



మే 7 బాలాజీ విద్యాసంస్థలో ఒక్కటైనా బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ద్వారకపేట రోడ్డు నర్సంపేటలో ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు వేసవి సెలవుల్లో ప్రత్యేకమైన శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ శిభిరంలో భాగంగా యోగ, కరాటే, డ్యాన్స్, అబాకస్, గేమ్స్ భగవద్గీత మొదలగు వాటిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిబిరంలో ప్రత్యేకంగా పిల్లల మానసిక ఉల్లాసానికై పాకాల సరస్సు, మాదన్నపేట సరస్సును సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వేసవిలో విద్యార్థినీ విద్యార్థులను సెల్ ఫోన్‌కి దూరంగా ఉంచుతూ వారి మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి యోగా కరాటే లాంటిది ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.వనజ మాట్లాడుతూ పిల్లల వ్యక్తిత్వ వివాకాసానికి శాశ్వత మానసిక అభివృద్ధికి భగవద్గీత భోదన ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి శిక్షణ శిబిరాలను తల్లిదండ్రులు వినియోగించుకొని వారి పిల్లల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

## ఇండ్ల ఎంపికలో అక్రమాలు జరుగుతున్నాయి : బిఆర్ఎస్

**బైక్‌ర్యాలీ,ఎంపిడిఓకు,అంబేద్కర్ వినతిపత్రం అందచేత**

నెల్లికుదురు,మే 13, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామంలో ఎంపిక చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల్లో అక్రమాలు జరుగుతున్నాయని,అర్హులకు అన్యాయం జరుగుతూ,అనర్హులను న్యాయం జరుగుతుందని అధికారులు స్పందించి నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ మంగళవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు,మునిగలవీడు మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు ఆధ్వర్యంలో బారీసంఖ్యలో బైక్‌ర్యాలీ నిర్వహించి,నెల్లికుదురు మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌వరకు చేపట్టి అంబడ్కేర్ వినతి పత్రం అందివ్వగా,అంతకు ముందు ర్యాలీగా వెళ్ళి ఎంపిడిఓకు వినతిపత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అద్యక్షులు సూర్యప్రకాష్,యువజన నాయకులు ప్రవీణ్‌రావు,సహకార సంఘ సభ్యులు ఉగ్గఉపేందర్,ఇసంపల్లి మంగయ్య,వార్డు సభ్యులు బైస రమేష్,వర్కాపురం రమేష్,మురుగుండ్ల ఎల్లయ్య తదతరులు పాల్గొన్నారు.

## సంస్థాగత పదవులకు భారీగా దరఖాస్తులు

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 13

జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు గ్రామ మండల జిల్లా స్థాయిలలో సంస్థాగత పదవులను ఎంపిక చేయడం కొరకు దరఖాస్తులను గత రెండు రోజులుగా స్వీకరిస్తున్నారు కాగా మండల కేంద్రంలో మంగళవారం టి పి సి సి పరిశీలకు రాలు రవళి రెడ్డి,యం యల్ సి పొట్ల నాగేశ్వరరావు,భరత్ రెడ్డి లకు మండల వ్యాప్తంగా మండల పార్టీ అధ్యక్షునిగా మరియు ఆయా గ్రామాల అధ్యక్ష పదవులకై ఆశావహులు భారీగా దరఖాస్తులు చేసుకున్నారు

# అలరించిన బండ్లు తిరుగుడు వేడుక

## అలరించిన బండ్లు తిరుగుడు వేడుక

### ప్రభవాహనాలతో సందడే సందడి

### స్వామివారి అశ్వవాహన సేవ

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*

గూడూరు మండలంలోని లక్ష్మీనారాయణస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలలో ఒకటైన బండ్లు తిరుగుడు వేడుక భక్తులను అలరించింది. స్వామివారి కళ్యాణోత్సవం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించిన అనంతరం జరుపుకునే వేడుకల పరంపరలో బండ్లు తిరుగుడు వేడుక ఒకటి. స్థానిక అంగడి మైదానంలో మంగళవారం నిర్వహించిన ఈ వేడుకలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బండ్లతిరుగుడు వేడుకలో భాగంగా ఆరోజు సాయంత్రం ఎడ్లబండ్లతో పాటు ట్రాక్టర్లు, జీపులు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలతో పాటు పలు వాహనాలను అందంగా అలంకరించి స్వామి వారి ఆలయం చుట్టూ తిప్పారు. అనంతరం గోవిందనామ స్మరణతో భక్తులందరు తమ వాహనాలతో అంగడి మైదానానికి చేరుకున్నారు. ఈలోగా అశ్వవాహన సేవతో స్వామివారిని ఊరేగిస్తూ అంగడి మైదానం వరకు తీసుకురాగా స్వామివారి చుట్టు వాహన ప్రదక్షిణ జరిగింది. రాత్రి 8 గంటల వరకు ఈ వేడుక భక్తుల ఆనందోత్సాహాలు, కేరింతలు, గోవింద..గోవింద నినాదాలతో కొనసాగింది. ఇదిలా ఉండగా బండ్లు తిరుగుడు వేడుకలో ప్రభవాహనాల సందడి ప్రత్యేకతను సంతరించుకుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రభవాహనం ఏర్పాటు చేయగా ఈసారి హనుమాన్ దీక్షా స్వాముల ఆధ్వర్యంలో కూడా కషాయ ప్రభ వాహనాన్ని సిద్ధం చేసి ప్రదర్శించారు. ఈ ప్రభ వాహనాలు స్వామివారి సేవతో పాటు పట్టణ ప్రధాన రహదారి ద్వారా అంగడిమైదానం వరకు చేరుకున్నాయి. హనుమాన్‌స్వాముల ప్రభవాహనానికి కాషాయ జెండాలతో పాటు జాతీయ జెండాను కూడా చేర్చి ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ బండ్లు తిరుగుడు వేడుకలో ఆలయ అర్చకులతో పాటు ఆలయ కమిటి ప్రతినిధులు, లక్ష్మీనారాయణస్వామి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.



**నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు....**

ఈనెల 8 నుండి ప్రారంభమైన లక్ష్మీనారాయణస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం నాటితో ముగియనున్నాయి. ఇందులో భాగంగా ఆరోజు వేకువజామునుండే స్వామివారి దోపు సేవ, ఆ తర్వాత ఆలయ ప్రాంగణంలో వసంతోత్సవం, పాకాలవాగు వద్ద స్వామివారి చక్రస్నాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఆరోజు సాయంత్రం శ్రీపుష్పయాగం, స్వామివారి ద్వాదశవాహన సేవ, ధ్వజపట ఉధ్వాసనతో వేడుకలకు ముగింపు పలకనున్నారు.





## కష్టపడి పనిచేసేవారికే పార్టీ పదవులు

*కేసముద్రం, మే 13, ప్రభాతవార్త*

పార్టీ కొరకు కష్టపడి పని చేసేవారికే పార్టీ పదవులకు అవకాశమని డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, పరిశీలకులు పోట్ల నాగేశ్వర్‌రావు, కూచన రవళిరెడ్డిలు అన్నారు. కేసముద్రంలో మంగళవారం నిర్వహించిన పార్టీ సాంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని, అర్హులైన నాయకులందరికీ పార్టీ పదవులు లభిస్తాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, ఎఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, రావుల మురళి, బండారు వెంకన్న, కదిరె సురేందర్, నాగరాజు, అయూబ్‌ఖాన్, రఫీఖాన్, వెంకన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ ఇంజనీరింగ్ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా డాక్టర్ శ్రీకాంత్

*ఎడ్యుకేషన్ కేయూ, మే 13 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ సివిల్ ఇంజనీరింగ్ విభాగ పాఠ్య ప్రణాళిక అద్యక్షులుగా వరంగల్ కాకతీయ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్సు (కిట్స్) కాలేజీ సివిల్ ఇంజనీరింగ్ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శ్రీకాంత్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు.



డాక్టర్ శ్రీకాంత్ ప్రస్తుత చైర్పర్సన్ డాక్టర్ ఙ. రాధిక నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ఎం.శ్రీకాంత్‌ను అభినందించారు.




## పిహెచ్‌సిని సందర్శించిన ఐటిడిఎ పిఓ

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏటూరునాగారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిణి చిత్రమిశ్రా మంగళవారం ఆకస్మికంగా



సందర్శించారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని కలియదిరిగి పరిశీలించారు. పిహెచ్‌సి పరిధిలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి వైద్యాధికారి రాంబాబును అడిగి తెలుసుకున్నారు. అన్ని కార్యక్రమాల నిర్వహణలో ముందంజలో ఉండాలని సూచించారు. ఈ వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒఆర్ఎస్ ప్యాకెట్లు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఓపి రికార్డులను తనిఖీ చేసారు. పిహెచ్‌సి, సబ్‌సెంటర్ భవనాల నిర్వహణకు సంబంధించి ఏమైనా మరమ్మతుల అవసరం ఉంటే తమకు ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు. విధినిర్వహణలో వైద్యులు, సిబ్బంది తప్పక సమయపాలన పాటించాలని సూచించారు.

## పాఠశాలలో సమస్యలపై వినతి

*గూడూరు, మే 13, ప్రభాతవార్త*

గూడూరులోని జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి సహకరించాలని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌కు ఆ పాఠశాల హెచ్‌ఎం సుజాత విజ్ఞప్తి చేసారు. ఈమేరకు మంగళవారం హుసేన్‌నాయక్‌ను కలిసిన హెచ్‌ఎం తమ



విజ్ఞప్తులతో కూడిన వనతిపత్రాన్ని ఆయనకు అందజేసారు. పాఠశాలలో చదువుకుంటున్న బాలికల సౌకర్యం ధృష్ట్యా ఒక ఆర్ఓ ప్లాంటు ఏర్పాటు చేయాలని, ప్రధాన గేటు నుండి పాఠశాల భవనం వరకు ఉన్న మార్గాన్ని సిసి చేయాలని విజ్ఞప్తి చేసారు. సిసి లేని కారణంగా వర్షాకాలంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల భవనంలోకి చేరుకునేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని వినతిపత్రంలో పేర్కొన్నారు. పాఠశాలలో ఒక కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, కిచెన్ షెడ్డు నిర్మాణం చేపట్టాలని హెచ్‌ఎం విజ్ఞప్తి చేసారు. హుసేన్‌నాయక్‌ను కలిసిన వారిలో హెచ్‌ఎం సుజాత వెంట సిఆర్‌పి కుందూరు శోభన్‌రెడ్డి ఉన్నారు.

## టీజీ ఎడ్‌సెట్ - 2025 గడువు పొడిగింపు

*ఎడ్యుకేషన్ కేయూ, మే 13 ప్రభాతవార్త :*

విద్యార్థులు, తల్లితండ్రుల విజ్ఞప్తి మేరకు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించు టీజీ ఎడ్‌సెట్-2025 ప్రవేశ పరీక్షా రిజిస్ట్రేషన్, సబ్మిషన్ (ఆన్లైన్)గడువు ను ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 20వ తేది (గురువారం) వరకు పొడిగిస్తున్నట్టు, టీజీ ఎడ్‌సెట్-2025 కన్వీనర్ ఆచార్య బి.వెంకట్ రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగం

**-విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్**

**-కాళేశ్వరంలో రక్షణ ఏర్పాట్ల పరిశీలన**

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*

సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు. మంగళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు నది త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డిఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీ ఆర్ ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24/7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు



అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం (విదీళినీ) మరియు రాష్ట్ర విపత్తుల స్పందనా దళం బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటి కప్పుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి. సతీశ్ కుమార్,



తెలంగాణ రీజన్ ఎన్డిఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెండ్ దామోదర్ సింగ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, దేవస్థానం ఈఓ ఎస్.మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతోనే అధిక లాభాలు

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబందిత కరపత్రాలను జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పోతో కలసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోర్లకింద ఆయిల్‌ఫామ్, పండ్ల తోటలు, కూరగాయాలు, పూలు, మల్బారి, పలు రకాల ఉద్యాన పంటల సాగు చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ సాగు విస్తరణ పెంచాలని సాగుకు సంబందించి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలన్నారు. జిల్లాలో 8వేల ఎకరాల్లో సాగు జరుగుతుందని రైతులు ఆయిల్‌ఫామ్ గెలల దిగుబడులు పొందుతూ ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం పొందుతారన్నారు. ప్రతి రైతు పొలం గట్లమీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్‌ఫామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయాలు సాగుచేసుకోవాలన్నారు. కూరగాయాల సాగులో మెలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రెస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేపనూనె పిచికారి చేయడం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్‌లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి జీనుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.



# నేడే విశ్వసుందరీమణుల రామప్ప సందర్శన

**పర్యాటకులు, ప్రజలు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ టీ.ఎస్ దివాకర్**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



72వ మిస్ వరల్డ్ 2025 పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుండి హైదరాబాద్ వచ్చిన సుందరీమణులు నేడు సాయంత్రం 4:30 కి రామప్ప చారిత్రాత్మక ఆలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర తెలిపారు. నేడు దాదాపు 35 మంది సుందరీమణులు హైదరాబాద్ నుండి బయలుదేరి ములుగులోని హరిత హోటల్ కు చేరుకుంటారని అక్కడి నుండి సాంప్రదాయ వస్త్రాల్లో రామప్ప దేవాలయాన్ని సందర్శిస్తారని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలోని సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షి స్తారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చారిత్రాత్మక రామప్ప సంస్కృతిని వివరించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ జరూర్ ఆనా.. పేరుతో నిర్వహిస్తున్న ఈ సందర్శనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు చేశామని అన్నారు. ఎటువంటి ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఉంటుందని అన్నారు. అధికారులంతా సమన్వయంతో వారికి కేటాయించిన పనులను పూర్తి చేశారని అన్నారు. సుందరీమణుల పర్యటన నేపథ్యంలో ఈ నెల 14న రామప్ప ఆలయానికి సందర్శకుల అనుమతి లేదని అన్నారు. భక్తులు ప్రజలు సహకరించాలని కోరారు. భద్రత దృశ్య రామప్ప నుండి ఐదు కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలు ఎగురవేయడం పూర్తిగా నిషేధించామని అన్నారు. కార్యక్రమ విజయవంతానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# పుష్కరాల కోసం భక్తుల సౌకర్యాలకు అన్ని ఏర్పాట్లు

**-పరస్పర సమన్వయంతో పనిచేసి పుష్కరాలను విజయవంతం చేయాలి..**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*

సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యాలకు అన్ని ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మసరస్వతి పుష్కరాల నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేయడంతోపాటు, అన్ని అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం రాత్రి



కలెక్టర్ స్వయంగా తాత్కాలిక బస్టాండ్, సరస్వతి విగ్రహం, విఐపి ఘాట్, భక్తులు పుష్కర స్నానాలు చేసే త్రివేణి సంగమ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మిగిలిన అన్ని పనులను బుధవారం వరకు పూర్తి స్థాయిలో ఎలాంటి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు సురక్షి తంగా స్నానాలు చేయగలిగేలా ఘాట్ వద్ద విద్యుత్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. స్వచ్ఛ పుష్కరాలు కావాలని భక్తులు వినియోగించిన వ్యర్థాలను డస్ట్ ఎక్కడ పడితే అక్కడ వేయొద్దని గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించాలని సూచించారు. వివిధ పనులకు ఉపయోగించిన తదుపరి మిగిలిన పనికిరాని వస్తువులను గ్రామ పంచాయతీ నిర్దేశించిన ప్రాంతాల్లో వేసి పరిశుభ్రతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిపిఓ వీరభద్రయ్య, భూపాలపల్లి ఆర్డిఓ రవి, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సేవే భగవంతుని సేవలా విధులు నిర్వర్తించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*కాళేశ్వరం, మే 13, ప్రభాతవార్త*

సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీసు బందోబస్త్ నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం పుష్కరాల బందోబస్త్ కు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పీ మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 15 నుంచి 26 వరకు 12 రోజులు పాటు పుష్కరాల నిర్వహణ ఉంటుందని, పోలీసులు భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని ఎస్పీ పేర్కొన్నారు. భక్తుల



సేవే భగవంతుడు సేవగా భావించి విధులు నిర్వర్తించాలని, పుష్కరాల వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అలాగే సెక్టార్ ఇన్చార్జిలు తమ పరిధిలోని సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తూ రద్దీకి అనుగుణంగా అప్రమత్తంగా సమన్వయంతో విధులు నిర్వర్తించాలనీ పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎండాకాలం నేపద్యంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, విధుల్లో తగినంత నీరు సేవించాలని అన్నారు. పోలీసు సేవలతో పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, కాటారం డిఎస్పీ లు రామ్మోహన్ రెడ్డి, సంపత్ రావు, మోహన్, ప్రతాప్, మల్లారెడ్డి, మహదేవపూర్ సీఐ రాం చందర్ రావు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.